# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 20 ఫిబ్రవరి 2024 : పేజీలు 15


## తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్ట్‌లో మైన్స్ భద్రతా ముగింపు వేడుకలు



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలంలోని స్థానిక తుమ్మలపల్లె వద్ద ఉన్నటువంటి యురేనియం ప్రాజెక్ట్ లో చేపట్టిన యురేనియం ప్రాజెక్ట్ లో మైన్స్ భద్రతా ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. యురేనియం మైన్స్‌లో ప్రథమ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకలకు, నెల్లూరు డియంయస్ రఘుపతి పెద్దిరెడ్డి,యుసిఐ యల్ డైరెక్టర్ టెక్నికల్ రాజేష్ కుమార్ ,నెల్లూరు యూకిఐయల్‌డిజీయంఎస్ నాయుడులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరి అందరితో సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించి, ఈ భద్రతా వారోత్సవాల్లో మిగతా 2లో

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య మేజర్ న్యూస్:** "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలు రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు, మదనపల్లి ఆర్డీవో హరిప్రసాద్, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకమన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఆర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలన్నారు. డివిజన్ స్థాయిలో, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్ మరియు మండల అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం..

### -ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్:** రాయచోటి మండల పరిధిలో జరిగిన వాలంటీర్లకు గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర-సేవా రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి వాలంటీర్లు గొప్ప సేవకులని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగిన రాయచోటి రూరల్ మండల పరిధిలోని నాల్గవ ఏడాది వాలంటీర్లకు వందనం- గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర-సేవా రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపిడిఓ సురేంద్ర నాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా నాల్గవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు.జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.వివక్ష ,అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డ్ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ సంక్షేమపథకాలు అందివ్వాలన్నారు. చంద్రబాహయాంలో శాశ్విత అభివృద్ధి పథకం ఒకటైన ఉందా...దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, పీజు రీయంబర్స్ మెంట్, ఉచిత విద్యుత్, 108,104 పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. జగన్ పాలనలో సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు ,అమ్మఒడి,డ్వాక్రా రుణమాఫీ, చేయూత,రైతు బరోసా తదితర పథకాలును పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు పది పోర్టుల అభివృద్ధి, వైజాగ్ ను పారిశ్రామికంగా సీఎం జగన్ అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. చంద్రబాబు హయాంలో చెప్పుకునేదానికి శాశ్విత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశించారు.ఈ ప్రభుత్వంలో మేలు జరిగిఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్... ఈ ప్రభుత్వంలో మేలు జరిగిఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు.జగన్ ఎన్నికల కురుక్షేత్రంలో అభిమన్యుడు కాదు... అర్జునుడు... ప్రతి అక్క, చెల్లెమ్మ, అన్న, తమ్ముడు, అవ్వ, తాతల్లో, ప్రభుత్వ పథకాల లబ్ది దారులలో కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమైన పాండవ సైన్యం, సేనాధిపతులు కనిపిస్తున్నారన్నారు. ఇక్కడ పాండవ సైన్యం కనిపిస్తుంటే.. అక్కడ కౌరవ సైన్యం ఉందన్నారు. వారి సైన్యంలో దుష్ట చతుష్టయం ఉందని వారి మిగతా 2లో

## ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవకు అంకితం

### -ఆత్మీయ సమావేశంలో రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి

### -2024 ఎన్నికలలో రాయచోటి అభ్యర్థిగా పోటీ చేస్తా

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** ఊపిరి ఉన్నంతవరకు నా జీవితం ప్రజాసేవకే అంకితం అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం



పార్టీ ఇంచార్జ్ రెడ్డప్పగారి రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి రమేష్ కుమార్ రెడ్డి స్వగృహంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వేలాదిమంది తెలుగు దేశం పార్టీ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 1963వ సంవత్సరంలో తన పెద్దనాన్న సూర్యనారాయణ రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొని మా కుటుంబాన్ని ప్రజలకు దగ్గర చేశారని,తర్వాత జిల్లా పరిషత్ చైర్మన్‌గాను సమితి ప్రెసిడెంట్‌గా ఆయన పదవులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందించారని అన్నారు.మా తండ్రి రెడ్డివారి రాజగోపాల్ రెడ్డి ఇంజనీరుగా ఉద్యోగానికి రాజీనామా చేసి ఈ ప్రాంతాన్ని చూసి అభివృద్ధి చేయాలని లక్ష్యముతో రాజకీయాల్లోకొచ్చి స్వర్గీయ నందమూరి తారక రామారావుస్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగాను, మంత్రిగాను ఆయన సేవలందించారని అందుకు గాను ఈ ప్రాంత ప్రజలు ఆదరించారని అన్నారు.లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గంలో పెద్ద ప్రాజెక్టు అయిన వెలిగల్లు స్థాపకుడుగా నిలిచి శంకుస్థాపన చేసి ప్రాజెక్టును అన్ని విధాల అభివృద్ధి చేసి రామపురం, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి ప్రాంతాలకు సాగునీరు అందించిన ఘనత తన తండ్రిదే అని అన్నారు.రాయచోటి శాసనసభ్యుడు 3000 మిగతా 2లో

## అంగన్వాడి భవనము పూర్తయిన ప్రారంభానికి నోచుకోని వైనం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆనంపల్లి గ్రామంలో అంగన్వాడి భవనము పూర్తయి దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తుంది కానీ ఇప్పటివరకు అధికారులు భవన ప్రారంభోత్సవానికి పూనుకోకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది స్థానికంగా చిన్నపిల్లలు పక్కా భవనం లేక చిన్న రేకుల షెడ్డులో గడుపుతున్నారు సంబంధిత అధికారులు



ఫ్లోరింగ్ సమస్యను చెబుతూ ఐదు సంవత్సరాలు కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని అన్నం పల్లి గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు అనుంపల్లిలో పక్కా భవనం నిర్మితమైనదని ప్రజలు ఆనందించారు కానీ భవనం చిన్న చిన్న పనులు సాకు చూపించి ఏడు సంవత్సరాల పాటు వాయిదా వేయడంతో విసిగి కచ్చితంగా స్పందనలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు పోతామని తెలియజేశారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే ఈ భవన ప్రారంభానికి ప్రయత్నం చేస్తారని చేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్వర్గీయ తుమ్మల మహేశ్వర్ రెడ్డి చిరస్మరణీయుడు

## -వైఎస్ఆర్సిపి యువనేత డాక్టర్ అభిషేక్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** సౌమ్యుడిగా, మృదుస్వభావిగా, సేవాతత్పరుడిగా అందరికీ అందుబాటులో ఉండే ప్రజానేతగా, ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడిగా, తుమ్మలపల్లె గ్రామసర్పంచ్ గా,పులివెందుల జడ్పిటిసిగా వివిధరకాల పదవులు నిర్వహించి, ఆ పదవులకే వన్నెతెచ్చి, మనసున్న మంచిమనిషిగా, అందరికీ అందుబాటులో ఉంటూ, ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి, పార్టీకి, ప్రజలకు అండగా నిలిచిన తుమ్మలమహేశ్వర్ రెడ్డి గతయేడాది ఇదేరోజున దురదృష్టవశాత్తు దైవకార్యక్రమంలో మరణించడం అత్యంత శోచనీయమైన విషయమని, ఆయన ఆకస్మికమరణం పార్టీకి, ప్రజలకు తీరనిలోటని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు వారి కుటుంబసభ్యులు సమాజసేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని , ఆయన పవిత్రఆత్మకు శాంతిచేకూరాలని, వారికుటుంబసభ్యులకు ఆ దేవుడు గుండెనిబ్బరాన్ని, మనోధైర్యాన్ని ఇవ్వాలని, వైఎస్ఆర్సిపి డాక్టర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శి డా" అభిషేక్ రెడ్డి పేర్కొన్నారు. దివంగత జడ్పిటిసి తుమ్మల మహేశ్వరరెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని పవర్ ట్రాక్ ట్రాక్టర్ షోరూంలో వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అభిషేక్ రెడ్డి, మహేశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం మహేశ్వర్ రెడ్డి సతీమణి ఉమాదేవి, కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డి, కుమార్తె హేమలత సమకూర్చిన బియ్యం, నిత్యవసరసరుకులు 30 దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. అనంతరం తుమ్మలపల్లె గ్రామంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసరవస్తువులు పంపిణీ చేశారు. తరువాత పులివెందుల, లింగాల మండలాలలోని అనాధ, మానసిక వికలాంగుల, వృద్ధాశ్రమాలలో ఆయన స్మార్లకార్థం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు తుమ్మల హేమంత్ రెడ్డి, ఉమాదేవి, హేమలత, తుమ్మల గంగాధర్ రెడ్డి ,ఈశ్వరమ్మ, గంగాధర్, హేమలత తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సనాతన ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు తెలిపారు. సోమవారం స్థానిక మోరే మనోజిరావు వీధిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అక్కడికి వచ్చిన వారికి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకుడు, హిందూ సామ్రాట్, గెరిల్లా యోధుడు సర్వమానవాళికి దిక్సూచి అని ఆయన మాటల్లో అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఛత్రపతి శివాజీ మారఠ సేవా సంఘం నాయకులు వై.నరేష్ కుమార్, వై.సుధాకర్, బాగ్గరపు నరసింహులు మరియు మహిళ సభ్యులు వై సరస్వతి బాయ్, సుజాత బాయ్, సుబహాన్,సభ్యులు వెంకటరమణ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం హేయమైన చర్య



నందలూరు మేజర్ న్యూస్: ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణపై ఆదివారం అనంతపురంలో వైకాపా ఏర్పాటు చేసిన సిద్ధం కార్యక్రమంలో దాడిచేయడం హేయమైన చర్య అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఖండించారు. సోమవారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ తో పాటు, టీవీ5 విలేఖరి అనిల్ కుమార్ పై దాడి అప్రజా స్వామీకం అని ఆరోపించారు. ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా మీడియా కీలక పాత్ర వహిస్తోందని, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం( ఫోర్త్ పిల్లర్) అయిన మీడియా కు రక్షణ లేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా సమస్యలను ప్రజల దృష్టికి తెచ్చే తరుణంలో ఇలాంటి దాడులు,ఘటనలు జరగడం దురదృష్టకరం అన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు నరేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లె యురేనియం ప్రాజెక్ట్‌లో మైన్స్ భద్రతా ముగింపు వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)** ట్రేడ్ టెస్ట్ లలో విజేతలకు బహుమతులు ను అందజేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమం కి విశిష్ట అతిథులుగా యురేనియం ప్రాజెక్ట్ జీ యం యంఎస్ రావ్,ఎస్ యంఎస్ కంపనీ సివిఓ ఖలీల్ సౌదాగర్, లు మాట్లాడుతూ యూసిఐల్ మరియు ఎస్ఎంఎస్ అధికారులును, కార్మికులను ఉద్దేశించి భద్రతే భాధ్యతగా క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు.యు సి ఐ యల్ తుమ్మలపల్లె జీయం యంఎస్.రావు, ఏజెంట్ కిషోర్ భగత్ , మైన్స్ మేనేజర్ శేఖరం బాబు, సేఫ్టీ ఆఫీసర్ చంద్ర శేఖర్, ఎస్‌యంఎస్ సివిఓ ఖలీల్ సౌదాగర్, పియం రాములు, అధికారులందరిని అభినందించి ఓవరాల్ మైన్స్ విజేత మోహన్ రెడ్డి టీంకు (మొమెంటో) స్మారక చిహ్నం ను అందించారు.

# పుష్పయాగంతో ముగిసిన స్వామివారి ఉత్సవాలు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఈనెల 10న ధ్వజారోహణంతో ప్రారంభమై సోమవారం పుష్పయాగంతో ముగిశాయి. ఆలయ కళ్యాణ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబు లు స్వామివారితో పాటు శ్రీదేవి భూదేవి లకు స్నపన తిరుమంజనం సమర్పణ అనంతరం ప్రత్యేక పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా వందలాదిమంది భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి సన్నిధిలో గోవింద నామ స్మరణ తో భజన కార్యక్రమాలు, వెంకటేశ్వర స్వామి స్తోత్రాలు ఆలపించారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు కావడంతో పెద్ద ఎత్తున భక్తులు హాజరై ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమాలను టిటిడి ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దుష్యంత్ కుమార్, రమేష్, రవి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





# టిడిపి కార్యాలయం ప్రారంభం

**కాశి నాయన మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నరసాపురంనందు సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయము ను మాజీ ఎమ్మెల్యే కొనిరెడ్డి విజయమ్మ రితీష్ కుమార్ రెడ్డి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ మండలంలోని పార్టీకి సంబందించిన ప్రతి ఒక్కరూ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా పార్టీ కార్యాలయానికి వచ్చి మండల పార్టీ ముఖ్య నేతలతో కలిసి మండలస్థాయి కార్యక్రమాలను అమలు చేయాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షుడు రాజారెడ్డి మండల టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి హీరో హొండా షోరూం మండల టిడిపినాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

# ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవకు అంకితం

**(మొదటి పేజీ తరువాయి)** కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెప్పడం హాస్యాస్పదమన్నారు.కనీసం 100 కోట్లు కూడా అభివృద్ధి పనులు చేయలేదని ఆయన విమర్శించారు.1999లో నేను తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.2009,2014,2019 ఎన్నికలలో ఓటమిపాలైనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలే దేవుళ్ళుగా సేవలు అందిస్తున్నానని అన్నారు.ఈ ప్రభుత్వంలో ప్రజల హక్కులు హరించబడ్డాయని స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదని అని అన్నారు.రాబోయే 2024 ఎన్నికలలో ప్రజలు నన్ను ఆశీర్వదించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు మోహన్ రెడ్డి,నర్సారెడ్డి,మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి,నాగేంద్ర రెడ్డి,శంకారపు జయరాం,సర్పంచులు లక్ష్మీనారాయణ, కేశవయ్య, చంద్రమ్మ, ఎంపీటీసీలు రవణమ్మ, గంగయ్య,శ్రీరాములు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు ఆర్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం..

**(మొదటి పేజీ తరువాయి)** వ్యూహాలు, కుట్రలు, కుతంత్రాలు మోసపూరిత వాగ్దానాలు, ఎత్తులు, పొత్తులు, చిత్తుల పద్మవ్యూహంలా కనిపిస్తోందని, పద్మవ్యూహంలో చిక్కుకొని బలైపోవడానికి ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు,జగన్ అని అన్నారు. ఈ అర్జునుడికి ప్రజలందరి తోడు కృష్ణుడి రూపేణా అండదండలున్నాయన్నారు.ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి...లిజగన్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే దుష్టచతుష్టాలు, ప్రతిపక్షాలు, పచ్చమీడియా అనవసరంగా బురద జల్లుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తొంభై తొమ్మిది శాతానికి పైగా అమలు చేశారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగా వున్నా, ఏఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా , చెప్పిన సమయానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. పాలకుడు బలవంతుడైతే శత్రువులు ఏకమవుతా రన్నారు. పవన్, రామోజీ రావు, రాధాకృష్ణలు పన్నుతున్న కుట్రలు, కుతంత్రాలు సీఎం జగన్ ను ఏమి చేయలేవన్నారు.రాయచోటికి జిల్లా ఒక వరం112 ఏళ్ల తరువాత రాయచోటికి రెవెన్యూ డివిజన్ తో పాటుజిల్లా కేంద్రాన్ని సీఎం జగన్ ఇచ్చారన్నారు.మూడు సార్లు సీఎంగాను, ఏడు సార్లు కుప్పంనకు ఎంఎల్ఏ గాను పనిచేసిన చంద్రబాబు నాయుడు కుప్పం ను రెవెన్యూ డివిజన్ కూడా చేసుకోలేదని, అదే సీఎం జగన్ కుప్పంను రెవెన్యూ డివిజన్ ను చేశారన్నారు.జిల్లా కేంద్రం రాయచోటిలో కలెక్టర్, ఎస్ పి లతో పాటు 95 ప్రధాన కార్యాలయాలు ఏర్పాటయ్యారన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తీరుతామన్నారు.

**జై జగన్..జయహో వాలంటీర్ నినాదాలు..**

జైజగన్..జయహో వాలంటీర్ అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి నినదించడంతో సమావేశ హాల్ హోరెత్తింది. వాలంటీర్లుకు శ్రీకాంత్ రెడ్డి వందనాలు తెలిపారు.సైనికుల్లా పనిచేయాలి.ప్రభుత్వం అందిస్తున్న పథకాలును అర్హులందరికీ అందేలా వాలంటీర్లు సైనికుల్లా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో గజ గజ వణికే చలిలోనూ, జోరు వర్షం లోనూ,ఎర్రటి ఎండలోనూ నాకు తోడుగా వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు నిలుస్తున్నారన్నారు. నియోజక వర్గంలో ఒక లక్ష గడపలును సందర్శించడం జరిగిందన్నారు. అవార్డులు రాని వాలంటీర్లు నిరుత్సాహపడొద్దని సూచించారు. ప్రతి వాలంటీర్ ను శ్రీకాంత్ రెడ్డి పేరు పేరునా పలుకరించారు. ప్రతి వాలంటీర్ కు శ్రీకాంత్ రెడ్డి సన్మానం చేశారు. స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, వైస్ ఎంపిపి జయపాల్ రెడ్డి, ఎంపిటిసిలు రామచంద్రా రెడ్డి, విశ్వనాధ నాయుడు నాయుడు,కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, తిరుపాల్ నాయుడు, దివాన్, నాగేశ్వర,మాజీ సర్పంచ్ సహదేవ రెడ్డి, భుట్టో, సాలివాహన సంఘ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

**వీరబల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 2021లో ప్రిన్సిపల్ ఎఫ్ఎసిగా స్వీకరించిన జి రఘురామయ్య కృషితో కళాశాల ప్రగతి పథంలో ముందుకు దూసుకు వెళుతుంది. కళాశాల యందు మౌలిక వసతుల కల్పనలో భాగంగా దాతల సహకారంతో రూ . 40000 వేలు ఖర్చుపెట్టి మంచినీటి పైపులైను నిర్మాణం చేపట్టి విద్యార్థులకు నీటి సౌకర్యం కల్పించడం కళాశాల ఆవరణలో దాదాపు 200 చెట్లు పెంపకం వలన పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం దాతల సహకారం తో 10 లక్షల రూపాయలు వెచ్చించి విద్యార్థుల కు మెరుగైన క్రికెట్ మైదానాన్ని ఏర్పాటు చేయించి క్రీడాభివృద్ధికి దోహద పడడం నాడు నేడు పనులలో సొంత పర్యవేక్షణలో మరుగుదొడ్లు ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం 2021 నుండి ప్రతి సంవత్సరం పల్లె పల్లెకు తిరిగి 70 మంది విద్యార్థులు ఉన్న కళాశాల ఆ నేడు 200 మంది విద్యార్థుల సంఖ్యను పెంచడం 2021- 22 లో కడప జిల్లాలో మొదటి సంవత్సరం ఫలితాలలో జిల్లాలోనే మొదటిస్థానంలో నిలపడం 2022-23లో ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మొదటి స్థానంలో నిలపడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జి రఘురామయ్య మాట్లాడుతూ రాబోయే రోజులలో మరింత కృషి చేసి విద్యార్థుల సంఖ్యను ఫలితాలను పెంచుతానని తెలియజేశారు.

## జర్నలిస్టులపై దాడి చేయడం దారుణం



**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్ :** రాప్తాడులో జర్నలిస్టులపై వైసీపీ నాయకులు దాడి చేయడం దారుణమని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ అన్నారు. జర్నలిస్టులు అంటే ఫోర్త్ పిల్లర్స్, ఒక ఛానల్ ని ప్రత్యేకంగా చూడడం కొరవ చానల్ ని పక్షపాతంగా చూడడం సిగ్గుచేటు అన్నారు. వైసిపి పరిపాలన రౌడీల పరిపాలన లాగానే ఉంది,గుండాలు రాజ్యమేలునట్టుంది. జర్నలిస్టులపై దాడి చేస్తుంటే పోలీసులు చూస్తూ ఉండడం సిగ్గుచేటు. ఎక్కడో అనంతపురంలో జిల్లాలో మీటింగ్ కి అన్నమయ్య జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులు తరలించడం ఏమిటి, రాజంపేట పరిసర ప్రాంత ప్రజలు వృద్ధులు బాలింతలు రవాణా సౌకర్యం లేక నిన్న తల్లడిల్లిపోయారు.ప్రజల సొమ్ముని స్వార్థం కోసం వాడుకోవడం దారుణం. ఇది ప్రజాస్వామ్యమా వైసీపీ రౌడీ రాజ్యమా అని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు, శ్రీనివాసులు, గోపి, చౌడయ్య, వీరయ్య ఆచారి, కిషోర్, చంగల్ రాయుడు, జనసేన వీర మహిళలు శిరీష ,మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడి హేయమైన చర్య : టీడీపీ



**చెన్నూరు మేజర్ న్యూస్ :** నిజాలను వెలికితీసే జర్నలిస్టు పై దాడులు చేయడం హేయమైన చర్య అని టీడీపీ నాయకులు అన్నారు.రాప్తాడు సిద్ధం సభ దగ్గర కవరేజ్ కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి కెమెరామెన్ పై రెచ్చిపోయిన వైసీపీ అల్లరి మూకలు జనాలను ఫొటోలు, వీడియోలు తీస్తున్న మీడియా ప్రతినిదిపై వైసీపీ కార్యకర్తల దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టి తీవ్రంగా గాయపడేల చేసిన వారిని గుర్తించి దోషులను కఠినంగా శిక్షించాలని సోమవారం మండల టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ,బీజేపీ పార్టీ నాయకులు, మండల విలేకరులతో కలిసి చెన్నూరు పాత బస్టాండ్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేస్తూ నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్ ప్రకాష్ బాబుకు వినతిపత్రాన్ని అందించారు.అలాగే పోలీస్ స్టేషన్ దగ్గరకు చేరుకొని దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాజంలో సేవ చేస్తున్న విలేకరుల పై దాడిని టీడీపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుదని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో విలేకరుల జీవితాలకు భద్రత లేకుండా పోయిందని జర్నలిజాన్ని పూర్తిగా అనగాదొక్కలని చూస్తున్నాడన్నారు.గతంలో టీడీపీ హయాంలో జర్నలిస్ట్ ల సంక్షేమ కోసం పెద్దపిట వేశారన్నారు.రాబోయే ఎన్నికల్లో జర్నలిస్టు కూడా వైసీపీ ప్రభుత్వానికి బుద్ది చెప్తారని తెలిపారు.ఈ నిరసనలో టీడీపీ, బీజేపీ నాయకులు, విలేకరుల పాల్గొన్నారు.

## విలేకర్లపై దాడికి తీవ్ర ఖండన

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో సోమవారం ఉదయం టోల్ గేట్ వద్ద ఉన్న మహాత్మా గాంధీకి పూల మాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అనంతపురం రాప్తాడులో సిద్ధం కార్యక్రమాన్ని చిత్రీకరిస్తున్న సమయంలో ఆంధ్ర జ్యోతి విలేఖరి కెమెరా మెన్ పై విశక్షణా రహితంగా అధికార పార్టీ గుండాలు కృష్ణ పై దాడికి, పాల్పడడం చాలా అమానుషం అని, అలాగే గత శుక్రవారం రైల్వే కోడూరులో టీవీ 5 దాడి చేసి, కెమెరా లాక్కోవడం తదితర అంశాలను పూర్తి స్థాయిలో ఖండిస్తూ,ఇవి పునరావృతం కాకుండా, నిరసనగా నియోజకవర్గం విలేకరులు అందరూ టోల్గేట్ వద్ద నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి, డిప్యూటీ తహశీల్దార్ అమరేశ్వరి కి వినతి పత్రం సమర్పించారు.అలాగే మరల తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక పోలీస్ స్టేషన్లో మరో వినతి పత్రాన్ని పోలీసులుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిరసనకు భారీ ఎత్తున మద్దతుగా బిజెపి నాయకులు, టిడిపి నాయకులు,జనసేన నాయకులు కమ్యూనిస్టు పార్టీలు పూర్తి స్థాయిలో సంఘీభావం తెలిపారు.వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను, చాటిచెప్పే జర్నలిస్టులను , సమాజానికి, పార్టీలకు వెన్ను దన్నుగా నిలుస్తున్న జర్నలిస్టుల పై దాడులు చేయడం హేయమైన చర్య అని వారు అన్నారు.ప్రతి పక్షాలు కూడా ఈ దాడులపై ఖండిస్తున్నారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ విషయంపై స్పందించాలని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి విలేఖరులు రాజా, ఇర్ఫాన్, నియోజకవర్గ ఇతర విలేకరులు వేణుగోపాల చౌదరి, సునీల్, సుబ్బారావు, సుబ్రహ్మణ్యంరాజు,వంకర సుబ్రహ్మణ్యం, టీ వి 5 రమేష్,ఆంజనేయరాజు, నార్ల వెంకటేశ్వర్లు, భాస్కర్ రాజు, ఇంకా ఇతర విలేకరులు, బిజెపి నాయకులు,టిడిపి, జనసేన నాయకులు, కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## విలేకరిపై దాడిచేసినవారిపై చర్యలు తీసుకోవాలి - ఏపీయూడబ్ల్యూజే, నాయకులు



**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు లో జరిగిన అధికార పార్టీ "సిద్ధం" కార్యక్రమంలో కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబిఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్‌పై వైసీపీ అల్లరి మూకలు విచక్షణారహితంగా మూకుమ్మడిగా దాడి చేసి గాయపరిచారని, దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సత్వర చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఏపీయూడబ్ల్యూజే రాజంపేట నాయకులు కోరారు. ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయంలో ఏవో సత్యానందంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ విలేఖరిపై దాడి ప్రజాస్వామ్య వ్యవస్థలో మూల స్థంభమైన జర్నలిజంపై దాడిగా అభివర్ణించారు. నేటి సమాజంలో జర్నలిస్టులకు భద్రత కరువైందని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సమ సమాజ స్థాపన కోసం అక్షర యుద్ధం చేస్తూ నిరంతరం సమాజ శ్రేయస్సుకు పాటుపడే జర్నలిస్టులపై దాడి అత్యంత హేయమైన చర్య అని తెలిపారు. ఈ దాడి ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతోందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉన్నతాధికారులు, పోలీసు వ్యవస్థ మేల్కొని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి జర్నలిస్టులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు బచోటి భాస్కర్,(విశాలాంధ్ర బి.సునీల్ (ప్రజాశక్తి ), కె.మధుసూధన్ (నేటి దినపత్రిక సూర్య)సి.నరసింహ, వెంకటసుబ్బయ్య, దుర్గయ్య, చంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బోరు వేస్తుండగా కరెంటు షాక్‌కొట్టి ఛత్తీఘడ్ రాష్ట్ర యువకుడు మృతి

**-బోరు బండి ఆపరేట్ చేస్తున్న పలువురికి తీవ్ర గాయాలు**
**-కేసు తారుమారు చేయడానికి గ్రామ పెద్దలు విశ్వ ప్రయత్నాలు**
**-తమకు ఫిర్యాదు అందలేదని మిన్న కుండిపోయిన పోలీసులు**
**-అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న బాధితులు**



**మదనపల్లి మేజర్ న్యూస్ :** బోరు వేస్తుండగా విద్యుత్తు లైనుకు పైపులు తగిలి కరెంటు షాక్ కొట్టి చత్తీస్గఢ్ కి చెందిన కార్మికుడు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన పెద్దమండెం మండలంలో చోటు చేసుకుంది. తీవ్ర కలకల మెదిపిన ఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పెద్దమండెం మండలం, సిద్దవరం పంచాయతీ, మల్లయ్యగారిపల్లిలో ఉంటున్న మల్లికార్జున తన పొలంలో కొత్తగా బోరు వేస్తుండగా, బోరు బండికి పైన వేలాడుతున్న విద్యుత్ వైర్లు తాకడంతో కరెంటు షాక్ కొట్టి బోరు బండిని ఆపరేట్ చేస్తున్న చత్తీస్గఢ్ రాష్ట్రకార్మికుడు రంజిత్(29) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, వారిని స్థానికులు వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. బోరు బండిలో పనిచేస్తూండగా కరెంట్ షాక్ కొట్టి గాయపడ్డ చత్తీస్గడ్ కార్మికుల్లో తీవ్రంగా గాయపడిన రవిశంకర్, రాజకుమార్, రామ్ కిషోర్ ఉండగా ఇంకా కొందరు స్వల్పంగా గాయపడ్డ వారిలో ఉన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన యువకుడు కరెంటు షాక్ కొట్టిన ప్రమాదంలో చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ పోలీసులు అటువైపు ఫిర్యాదు అందలేదని వెళ్లకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. దీన్నిసాకుగా చేసుకున్న స్థానికంగా ఉన్నకొందరు పెద్దమనుషులు పంచాయతీలు పెట్టి ఘటనను తారుమారు చేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.. ఊరిగాని ఊరిలో వచ్చి రాని భాషతో వారి కన్నీటి ఘోష పోలీసులకు పట్టలేదని నలుగురు విమర్శలు గుప్పిస్తున్నారు.

## జర్నలిస్టులపై దాడులు పిరికిపందచర్య.!

**-నల్ల బ్యాడ్జిలతో నాలుగు రోడ్ల కూడలిలో నిరసన**
**- గాంధీ విగ్రహానికి వినతిపత్రం.!**



**పీలేరు మేజర్ న్యూస్:**సిరా చుక్కతో లక్ష మెదళ్లలో కదలిక తెచ్చే వారే జర్నలిస్టులు. అన్నమయ్య జిల్లాపీలేరు జర్నలిస్ట్ లపై దాడులు పిరికిపందచర్య అంటూ జర్నలిస్ట్ లు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు నిరసన గళమెత్తాయి. పీలేరు పట్టణం నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టి,గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు.వారు మాట్లాడుతూ ఆదివారం అనంతపురం రాప్తాడులో జరిగిన వైసీపీ ప్రభుత్వ సిద్ధం సభలో విధినిర్వాహణలో ఉన్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైసీపీ మూకలదాడులు చేయడం ప్రజా స్వామ్యంపై గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు.ఆంధ్రజ్యోతి విలేఖరివా అంటూ అడిగి కాళ్లతో తన్ని, కర్రలతో బాదడం బాధాకరం అన్నారు. ఒక్క సిరా చుక్కతో లక్ష మెదళ్ళలో కదలిక తెచ్చే వారే విలేఖర్లని వారిపై దాడి చేయడం అమానుషమని జర్నలిస్ట్‌లు కన్నెర్రచేస్తే ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోతా యని అన్నారు. ఏమర్జన్సీ కాలంలో ప్రభుత్వ లోపాల్ని ఎండగడుతూ,వ్యవస్థల్లో అవతవకల్ని ఎత్తి చూపాయని, పత్రికల్లో వచ్చే కథనాల్లో వివరణ ఇవ్వాలని, లేదా సరిదిద్దుకోవాలే తప్ప దాడులు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి నుండి ర్యాలీగా వెళ్లి,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడులకు పాల్పడిన వైసీపీ అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని తహశీల్దార్,మోహన్ రెడ్డికు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లు,తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు అందరూ పాల్గొని జర్నలిస్ట్ పై జరిగిన ఘటనపై ఖండించారు.

### జర్నలిస్టుపై వైసిపి అల్లరిమూకల దాడి సిగ్గుచేటుగా ఉంది



**అన్నమయ్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడులో శనివారం ముఖ్యమంత్రి పాల్గొన్న సిద్ధం కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి ఫోటో జర్నలిస్ట్ పై వైసిపి మూకలు చేసిన దాడికి నిరసనగా ఏ పీ య ు ూ డ బ్ల్యూ జే ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అభ్యర్ధి సుగవాసి బాలసుబ్రమణ్యం మరియు అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుజగన్మోహన్ రాజు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అభిషేక్త్ కిషోర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. పత్రికా వ్యవస్థ పైన దాడి దుర్మార్గమన్నారు. దాడికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పోరుమామిళ్లలో....

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సీఎం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటోగ్రాఫర్ కృష్ణాపై వైసిపి అల్లరి మూకలు దాడి చేయడం పనికిమాలిన చర్య అంటూ దాడిని ఖండిస్తూ పోరుమామిళ్ల ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏపిడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం రెవిన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది, పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.



## ఎక్కడైనా అవినీతి చేసి ఉంటే నిరూపించు ఎమ్మెల్యే రాచమల్లు...
### -నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** నేను ఎక్కడైనా ఒక్క అవినీతి చేసి ఉంటే నిరూపించు ఎమ్మెల్యే రాచమల్లు ను డిమాండ్ చేసిన నంద్యాల వరదరాజుల రెడ్డి. సోమవారం మధ్యాహ్నం నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ వైసిపి ఎమ్మెల్యే రాజ్యంలో శివ ప్రసాద్ రెడ్డి దేవాదాయ శాఖ భూమిలో రోడ్డు వేసె అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, చెన్నకేశవ స్వామి ఆలయ భూముల్లో రోడ్డు వేసి భూమిని స్వాహాచేసే ప్రయత్నం ఎమ్మెల్యే రచమల్లు చేస్తున్నాడంటూ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు సోదరుడు మైలవరం కాలువ బంజరు భూమిని ఆక్రమించాడని, చౌటపల్లి లోనే క్రిస్టియన్ల భూమిని దొంగ డాక్యుమెంట్లు సృష్టించి స్వాహా చేశాడు అంటూ ఆయన అన్నారు. ప్రొద్దుటూరులో నిర్మాణంలో ఉన్న అపార్ట్మెంట్ లపై పిటిషన్లు వేసి వారి దగ్గర నుండి ఎమ్మెల్యే లంచాలు డిమాండ్ చేయలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని ఎమ్మెల్యే రాచమల్లు తనపై ఆరోపణలు చేయడం తగదని అవినీతి అక్రమాలకు తాను పాల్పడినట్లు నిరూపించాలని ఆయన కోరారు. గెలుపోటములు ప్రజాక్షేత్రంలో ప్రజలే నిర్ణయిస్తారని, ఏ పార్టీకి ఓటు వేసి ఏ అభ్యర్థిని గెలిపించాలో ప్రజలకు బాగా తెలుసునని ఆయన అభ్యర్థించారు. ఈ సమావేశం లో గంటశాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వెంకట కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం సభ విజయవంతం : ఎమ్మెల్యే రాచమల్లు




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ఆదివారం రాయలసీమ నియోజకవర్గాలకు సంబంధించి సీఎం జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభను విజయవంతం చేసినందుకు ప్రొద్దుటూరు వైసీపీ శ్రేణులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్ధం సభ విజయవంతమైందన్నారు. దాదాపు 10 లక్షల మందికి పైగా హాజరైన ఈ సభకు ప్రొద్దుటూరు నుండి దాదాపు 8000 మంది తరలివెళ్ళారని గుర్తు చేశారు. ఈ సభ ద్వారా రాయలసీమ ప్రాంతంలో వైసీపీ బలంగా వుందని ప్రతిపక్షాలకు చాటి చెప్పడం జరిగిందన్నారు. 3వ వార్డులో నుండి కూడా అధిక సంఖ్యలో ప్రజలు రావడం ఆనందకరమన్నారు.

## చికెన్ వ్యాపారులకు సూచనలు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** చికెన్ వ్యాపారులకు చికెన్ రిటైల్ వ్యాపారులకు సోమవారం మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య తన కార్యాలయంలో బర్డ్ ఫ్లూ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాధి ముఖ్యంగా హెచ్ 5 ఎన్ అనే రకం వైరస్ వలన కూలల్లో సకలవిస్తుందని, ఈ వ్యాధి కోళ్ల ద్వారా మనుషులకు సంక్రమించే ప్రమాదకరమైన వ్యాధిని, వ్యాధి సోకిన కోళ్లు మరణాల శాతం చాలా ఎక్కువగా ఉంటుంది అన్నారు. ఈ వ్యాధి సోకిన కోళ్ల మాంసము మరియు గుడ్లు తినడం వల్ల, జబ్బుతో ఉన్న కోళ్లను తాకటం వల్ల ఈ వ్యాధి మనుషులకు కూడా సోకుతుంది అన్నారు. ఈ వ్యాధి పక్షులు గాలిద్వారా ఒకప్రదేశం నుండి ఇంకొక ప్రదేశానికి ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మునయ్య మాట్లాడుతూ మాంసం గుడ్లు బాగా ఉడికించి భుజించాలని, ప్రజలకు సూచనలు చేయాలన్నారు. చికెన్ షాపుల దగ్గర బ్లీచింగ్ మరియు హైపర్ స్ప్రే చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో గంగిరెడ్డి,చికెన్ షాప్ యజమానులు రిటైలర్లు ఇతరులు పాల్గొన్నారు.

## ఎస్టియు రాష్ట్ర కార్యదర్శిగా రాజారెడ్డి..

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని శివరాంపల్లి ఎంపీపీ పాఠశాలలో ఎస్ జి టీచర్ రాజారెడ్డి ఎస్టియు రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఇటీవల



బీమవరంలో ఎస్టీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎస్టియు నాయకులు రాజారెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు.ఎస్టియు రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను హక్కులను వచ్చే విధంగా పోరాటం చేస్తానని తెలిపారు. రాజారెడ్డి ఎంపిక పట్ల ఎస్టియు ములకలచెరువు మండల నాయకులు అమర్నాథ్ రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, నౌషాద్,రామకృష్ణ,కృష్ణారెడ్డి, నాగరాజు, శ్రీనివాసులరెడ్డి, సుబ్బరాయప్ప, ఉమా శంకర్, రెడ్డి రామానుజులు, గోపీనాథ్, గంగాద్రి, మంజులమ్మ, రాజారెడ్డి,ఉమ్మడి రమణ, కట్ట రమణప్ప, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పూల సుధాకర్,రఘునాథ్ రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

## రాజంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న విభేధాలు
### -నాయ్యం చేయాలని అన్నమయ్య విగ్రహంకి వినతి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :**రాజంపేట వైసీపీలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి వర్గీయుల మధ్యవిభేదాలు భగ్గుమన్నాయి. అసైన్మెంట్ భూముల వ్యవహారంలో అనర్హులనుకు భూములు కట్టబెడుతున్నారంటూ పార్టీ పెద్దలు, ప్రభుత్వం తమ గోడు పట్టించుకోవడంలేదని ఆవేదనతో సోమవారం ఎమ్మెల్యే మేడా వర్గీయులు ఆందోళనకు దిగి అన్నమయ్య విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గంలోని ా అన్ని మండలాల్లో నుంచి వైసీపీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, జేసీయెస్ కన్వీనర్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైసిపి కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని తమకు న్యాయం చేయాలని గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాజంపేట నందలూరు మండలాల్లో అసైన్మెంట్ భూములలో అక్రమాలకు పాల్పడ్డ అధికారులను సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలను కూడా స్థానిక అధికారులు పచ్చన పెట్టారని ఘాటైన విమర్శలు చేశారు. వైసీపీకి నేతల విజయానికి అహర్నిశలు కృషి చేసిన అర్హులకే న్యాయం చేయకపోతే తాము పార్టీలో ఎందుకు ఉండాలని ఆవేదన వ్యక్తం తమకు న్యాయం జరగకపోతే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సహకరించేది ప్రసక్తే లేదని పలు మండలాలకు చెందిన వైసిపి నేతలు కరాకండిగా తెగేసి చెప్పారు. ఇలాంటి పరిస్థితి కొనసాగితే రాబోయే ఎన్నిక లలో వై ఎస్ ఆర్ పార్టీ గెలవడం కష్టమని అనిపిస్తుంది ప్రస్తుతం జిల్లా కలెక్టర్ గా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన అభిషిక్త్ కిషోర్ దృష్టికి రాజంపేట అసైన్మెంట్ భూముల గురించి ఎమ్మెల్యే మేడా వర్గీయులు తీసుకెళ్లినప్పటికీ కలెక్టర్ కూడా ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు, రాజంపేట మండలంలోని పోలి మందరం అసైన్మెంట్ భూముల ఫైళ్లను పక్కన పెట్టి. ప్రస్తుతం తాసిల్దార్ నుంచి కలెక్టర్ వరకు అధికారులు అందరూ కొత్తగా బాధ్యతలు చేపట్టారని ఎన్నికలు తర్వాత రాజంపేట అసైన్మెంట్ భూములపై విచారణ చేపట్టి అర్హత ఉన్న వారికి న్యాయం చేస్తామని చెప్పడంతో ఎమ్మెల్యే మేడా వర్గీయులు నోట్లో కరక్కాయ పడినట్లు అయింది. దీంతో చేసేదేమీ లేక మంగళవారం ఆందోళనకు దిగి అన్నమయ్యకు వినతిపత్రం అందజేయడంతో రాజంపేటలో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. ఏ నోట విన్నా ఇక వైసీపీకి ఇలాగే కొనసాగితే ఎన్నికల్లో ఇబ్బంది కర పరిస్థితి వచ్చే ప్రమాదం ఉన్నది అని అనుకుంటున్నారు.

## ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం
### -కడప పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి




**పులివెందుల మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని పులివెందుల నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వైకాపా సర్కార్ పనితీరుపై వ్యంగ్యాస్త్రాలు వదిలారు.ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసన్నారు.బూటకపు ప్రసంగాలు కాదు...దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి? అంటూ సవాలు విసిరిన లింగాల మండల కన్వీనర్ యమ్మనూరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూఎవరి పాలన స్వర్ణయుగమో... ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం అంటూ సవాలు విసరగా, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా? అంటూ అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి మీరే కాదు మేము కూడా రాష్ట్ర అభివృద్ధి పై చర్చకు సంసిద్ధం అని మీడియా వేదికగా వైకాపా నాయకులకు ఛాలెంజ్ విసిరారు...2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్‌కు రాజకీయంగా చివరిచాన్స్ ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడని, మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారని ఇంకా రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? అంటూ మీడియా వేదికగా వైకాపా ప్రభుత్వాన్ని హేళన చేశారు. వందల కోట్లు ఖర్చు చేస్తూ....అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారని, జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలని ఆయన తప్పు పట్టారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారని, ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశ వేదికగా ప్రజలకు తెలియపరిచారు.ఈ సమావేశంలో లింగాల రైతు విభాగ అధ్యక్షులు రాఘవ రెడ్డి మరియు సీనియర్ నాయకులు గురివిరెడ్డి యువ నాయకులు ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్న వెతుర్ల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం చిన్న వెంతుర్ల గ్రామలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు సోమవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ, భార్య జ్యోతమ్మ,ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, కొండయ్య, నారాయణమ్మ, దేవి, చంద్రకళ, మౌనిక, శివరాం రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్ రెడ్డి, అబ్దుల్, రామ్ నాథ్ రెడ్డి, మహ్మద్ హుస్సేన్,తిప్పరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, పామిలేటి, నరసింహులు బ్రదర్స్, మాబువల్లి, మద్దిలేటి, సుధాకర్, రవి, రాజన్న, సుందర్, రంగన్న,మౌలాలి రెడ్డి,గంగయ్య,,పుల్లయ్య, వెంకటేష్, నారాయణరెడ్డి, రవీంద్ర, తిమోతి,



బాష, శివరామి రెడ్డి, నీలకంఠరెడ్డి, బాలరాజు, రాజారెడ్డి,అశోక్, పవన్ కుమార్ రెడ్డి, సుదీర్, రాముడు, నత్తనెల్,చంద్రశేకర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, మురళి, క్రిష్టనయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.

# వాలంటీర్ల వందన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

– వాలంటీర్ల పనితీరును ప్రశంసించిన ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల ఎంపీడీవో కార్యాలయం శ్రీ శక్తి భవన్ నందు మండల పరిధిలో ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకుసేవవజ్ర,సేవా రత్న, సేవా మిత్రాలతో సన్మానించే వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ,శాసనసభ్యులు డాక్టర్ సుధా ,పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులునాగార్జున్ రెడ్డి , స్టేట్ ఫుడ్ కమీషన్ చైర్మన చిత్తావిజయ ప్రతాపరెడ్డి పాల్గొని వాలం టీర్లకు నగదు బహుమతులను అందజేయడంతో పాటు, శాలువాలతో సత్కరిం చడం జరిగింది. అనంతరం ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిదేశంలోఎక్కడా చేపట్టినటు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టి ప్రజాదరణ పొం దడం జరి గిందన్నారు. గ్రామ వార్డు సచి వాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి వద్దకే చేరవేసే విధంగా ప్రణాళికాబద్ధంగా అమలుపరుస్తున్నాం ˆన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దాదాపు 33 సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని, వీటన్నిటిని వాలంటీరులైన మీ ద్వారా ప్రజలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాదయాత్రలో ఏవైతే హామీలు ఇచ్చారో వాటిని తూచా తప్పకుండా అమ లుపరుస్తూ ప్రజల్లో జగనన్న తమదైన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ప్రజలకు ఏమి అవసరం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది వాలంటీర్లేనని, అంతటి ప్రాముఖ్యతను జగన్మోహన్ రెడ్డి మీకు కల్పించారన్నారు. ఈఅవార్డులనువరుసగా నాలు గవఏడాదివాలంటీర్లకుఅందజేస్తున్నామని తెలి పారు. ఈవిధమైనటువంటిప్రోత్సాహాన్ని అంద జేస్తున్నజగనన్నఆయనచేపట్టబోయే ప్రతి కార్యక్ర మంకూడాప్రజలచెంతకుచేరవేయడంలో చురు కుగా పని చేస్తామని తెలుపుతూ వాలంటీర్ల తరఫు నజగన్మోహన్‌రెడ్డికికృతజ్ఞతలు తెలియ జేశారు. బద్వేల్‌మార్కెట్‌యార్డ్‌మాజీవైస్‌ప్రెసిడెంట్ రమ ణారెడ్డి,మండల ఉపాధ్య క్షులు సీఎం భాష, చిన్ను రాజశేఖర్,జడ్పిటిసిముత్యాలప్రసాద్, రంగస ముద్రంసర్పంచ్‌చిత్తరవిప్రకాష్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ వెంగళ్రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, యూత్ లీడర్ గిరిప్రణీత్‌రెడ్డి, యువసేనఅధ్యక్షులు సాయినారాయణ రెడ్డి, ఎంపి టిసిలు,సర్పంచులు, వాలంటీర్లుప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# జిసిటిఏ డైరీ ఆవిష్కరణ

మహిళ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష..



**కడప మేజర్‌న్యూస్ :** అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడంలో జిసిటి ఏ పాత్ర ముఖ్యమైనదని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష అన్నారు, సోమవారం కడప నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల నందు జిసిటిఏ డైరీని ఆవిష్కరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడంలో జిసిటిఏ యొక్క పాత్ర చాలా ముఖ్యమైనదనిఅన్నారు, అధ్యాపక సంఘము యొక్క సమిష్టి కృషితో విద్యాపరమైన ఆర్థికపరమైన ఇతర సమస్యలనైనా, న్యాయప రంగా పరిష్కరించుకోవడానికి అధ్యాపకులకు ప్రభుత్వానికిమధ్యజిసిటిఏ వారధిగా పనిచేస్తుందని తెలిపారు, రాష్ట్ర జిల్లా కళాశాల స్థాయిలలో అధ్యా పకుల తరఫున కృషి చేస్తున్న అధ్యాపక సంఘాన్ని అభినందించారు, విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసం అధ్యాపకులు నిరంతరము శ్రమిస్తున్నారని కొనియాడారు, ప్రభుత్వ అధ్యాపక సంఘం యొక్క డైరీని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిసిటిఏ జిల్లా మహిళా కార్యదర్శి డాక్టర్ జి విజయ లక్ష్మీదేవి, కళాశాల యూనిట్ సభ్యులు ఎం వీరభద్రయ్య, డాక్టర్ షాజియా బేగం, డాక్టర్ స్వరూప, డాక్టర్ కృష్ణవేణి, నాగరత్న, హరిత, విన్నీ తేజ, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు..

# 3వ వార్డులో ఇన్చార్జ్ సుధా కృష్ణార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రచారం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో వైసీపీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, కుమారుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి, వైసీపీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గత 5 రోజులుగాసాగు తున్నఈప్రచారంలో భాగం గా సోమవారం ఉదయం 3వ వై ఎమ్ కాలనీ, పలు ప్రాంతాలలో వార్డు ఇంచార్జ్ సుధాకృష్ణార్జున రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం సాగించారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రాచమల్లును, ఎంపీ గా అవినాష్‌రెడ్డిని, సీఎంగా మరోసారి జగన్ మోహన్ రెడ్డినిగెలిపించాలనికోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణా ధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, 3వవార్డు ఇంచార్జ్ సుధాకృష్ణార్జున రెడ్డి, ఏపీపీఎస్సీ బోర్డు మెంబరు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులుగాండ్లనారాయణస్వామి, వైసీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ మాటలు పచ్చి అబద్ధాలు

– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఎన్నికల మేనిఫెస్టో తమ పార్టీకి భగవద్గీత, బైబిల్, ఖురాన్, మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు 99 శాతం నెరవేర్చామని జగన్ మాటలు పచ్చి అబద్ధాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన్ తను పేదవాడని, తనకు మీడియా లేదని, వచ్చే ఎన్నికలు పెత్తందారులు, పేదలకు మధ్య పోరాటమని రాప్తాడు సిద్ధం సభలో చెప్పడం హాస్యాస్పదమన్నారు. బొంకర బొంకర పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నాడట ఒక అబద్ధాల కోరు అలా ఉన్నాయి.. జగన్ మాటలని ఎద్దేవా చేశారు. ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా రూ.12.500 లు ఇస్తామని చెప్పి రూ.500లు కోత పెట్టిందని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా తయారైందన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు కాలేదన్నారు. సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ, పిఆర్సి అమలు, కాంట్రాక్టు ఉద్యోగాలు రెగ్యులరైజ్, సమాన పనికి సమాన వేతనం కల్పిస్తామని ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదన్నారు. మద్యనిషేధం అని మహిళలకు ఇచ్చిన హామీ అమలు కాలేదని, అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. విద్యుత్ చార్జీలు, పెట్రోల్, డీజల్ ధరలు తగ్గిస్తామని చెప్పి పెంచారన్నారు. ఏడిఆర్ సంస్థ 2019 ఎన్నికల అఫిడవిట్ ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో అత్యంత ధనవంతుడు జగన్ అని, ఆస్తి విలువ రూ.510 కోట్లు అన్నారు. అయినప్పటికీ జగన్ తను పేదవాడని చెప్పడం విడ్డూరమన్నారు. జగన్ అబద్ధాలు చెప్పడం మానుకోవాలని తులసిరెడ్డి హితవు పలికారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

# విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**కాశినాయన మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వరికుంట్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని పదవ తరగతి మరియు ఇంటర్ చదువుతున్న బాలికలకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణానికి చెందిన హెచ్.పి.గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కత్రిమల ఓబులేసు ఆర్థిక సహకారం అందించడమే కాకుండా విద్యార్థినులతో మాట్లాడుతూ తల్లిదండ్రుల పట్ల ఎవరైతే ప్రేమగా ఉంటారో వారికి భగవంతుడి ఆశీర్వాదాలు ఉంటాయని తెలిపారు. వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారుడు రాజోలి శ్రీధర్ రెడ్డి ప్రసంగిస్తూ పరీక్షల్లో విజయం సాధించడానికి శాయశక్తులా కృషిచేయాలన్నారు. ఒక్కోసారి అపజయం కలుగుతుంది. అలాంటప్పుడు కృంగిపోకుండా మళ్ళీ ప్రయత్నించాలని విద్యార్థులలో స్ఫూర్తి నింపాడు. సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ వివేకానంద ఫౌండేషన్ ఎల్లప్పుడూ విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి ప్రయత్నిస్తూనే ఉంటుందన్నారు. విద్యార్థి జీవితంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ దశలు కీలకమైనవి. అందులోనూ ఈ విద్యార్థులు టీనేజ్ దశలో ఉంటారు కాబట్టి, పరీక్షలు వస్తున్నాయంటే ఒకరకమైన ఉద్వేగంతో, ఒత్తిడితో ఉంటాయన్నారు.వీరిలోని వత్తిడిని తొలగించి ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలన్నారు. అనంతరం 67 మంది బాలికలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పౌచ్ లు, స్కేల్లు, పెన్నులు పెన్సిల్లు రబ్బర్లు మెండర్లు తదితర వంటివి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మెర్సి , ఉపాధ్యాయునిలు, తదితరులు పాల్గొన్నారు



# కన్నుల విందుగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



ప్రత్యేక పూజలో పాల్గొన్న వైయస్ అభిషేక్ రెడ్డి, వేల్పుల రాము

**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** సింహాద్రిపురం మండలంలో మద గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం కన్నుల కనువిందుగా శోభాయమానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగాసింహాద్రిపురం మండల వైకాపా ఇన్చార్జ్ డా వైయస్.అభిషేక్ రెడ్డి , వేల్పుల రామలింగారెడ్డిలు (రాము) పాల్గొనగా దేవాలయ కమిటీ సభ్యులు వారికిఘన స్వాగతం పలికి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైకాపా శ్రేణులు శ్రీకాంత్ రెడ్డి వారిని దుషాల్వాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్లబండలాగుడు పోటీలను డా వైయస్.అభిషేక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో వారు మమేకమై గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న వైఎస్ అభిషేక్ రెడ్డి

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో 50 కుటుంబాలు చేరిక



**కొండాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం 50 కుటుంబాలు వారు వైఎస్ఆర్ పార్టీలో చేరారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన ఆలమూరు శ్రీనివాసరెడ్డి అండ్ బ్రదర్స్ వారు జమ్మలడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూల సుధీర్ రెడ్డి కి సోమవారం తేనేటి విందు ఏర్పాటు చేశారు, గ్రామంలోకి ప్రవేశించిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డికి ఆ గ్రామ మాజీ సర్పంచి ఆలమూరు నారాయణరెడ్డి కుమారులు శ్రీనివాసులు రెడ్డి, ప్రతాపరెడ్డి, జగన్మోహన్ రెడ్డి మరియు రామలింగారెడ్డి లు మొదటగా పూలమాలతో శాలువాలు పూల బొకేలతో సత్కరించారు భాజా భజంత్రీలు, బాణా సంచాలు, ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఆలయాలలో పూజలు నిర్వహించారు, గ్రామంలో గడప గడప తిరుగుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక ప్రజాసంక్షేమకార్యక్రమాలగురించి గడపగడపలో తెలియజేస్తూ గ్రామమంతా తిరిగారుఅనంతరంఆలమూరు బ్రదర్స్ ఇచ్చిన చేనేత విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువాలు వేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అనేకమంది వృద్ధులుసీనియర్‌రాజకీయనాయకులుయువనాయకులుమండలానికి చెందిన అనేకమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫోటోగ్రాఫర్ పై దాడి హేయమైన చర్య

– బిజెపి నేత గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా, రాప్తాడు సిద్ధం బహిరంగ సభ కవరేజ్ కోసం వెళ్లిన ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణ మీద దాడి చేయడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిలా ఉండే పాత్రికేయుల మీద దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అలనాటి ఇందిరాగాంధీ కాలంలోని ఎమర్జెన్సీ తలపించిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రామచంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, సుష్మా, సునీల్, ప్రసాద్ రెడ్డి, మునగల చంద్ర, మహేష్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బిటెక్ రవి ప్రత్యేక పూజలు

**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని లోమడ గ్రామంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి పాల్గొని సీతారాముల ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులచే ఆశీర్వచనాలు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండలం టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి,పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి జయభరత్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు ఆజ్జుగుట్టు రఘునాథరెడ్డి రెడ్డి, లోమడ టీడీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి లేదు

– ఐదేళ్ల పాలనలో విధ్వంసం కనిపిస్తుంది

– టిడిపి నేత మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న దేవగుడి నారాయణరెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు.ఏ ఊరుకెళ్లినా నీ 5 ఏళ్ల పాలన విధ్వంసం కనిపిస్తోందని టీడీపీ నేత మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ నందు ఆయన మాట్లాడుతూ 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్కఛాన్సే జగన్‌కు చివరిఛాన్స్ కానుందని అన్నారు. ఓట మిపై జగన్‌కు స్పష్టత రావడంతో మళ్లీ ప్రజలను ఏమార్చడానికి పరదాలు కాస్తా పక్కకు జరిపి ఎన్నికల ముందు రోడ్డెక్కాడని నారాయణరెడ్డి దుయ్యబట్టారు.. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టిన విధానాలతో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్.... పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో ఏ మూలన చూసినా అభివృద్ధి కాదు...ఏ ఊరుకెళ్లినా జగన్ 5 ఏళ్ల విధ్వంసం పాలనతో నష్టపోయిన ప్రజలు కనిపిస్తున్నారని తెలిపారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి జనం కసితో ఉన్నారని అన్నారు. ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించిన జగన్ పై పేదలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మ్యానిఫెస్టోలో మద్య నిషేధం అని చెప్పి తరువాత దాన్ని మద్య నియంత్రణ అని మార్చి రూ.1.50లక్షల కోట్ల మద్యం అమ్మిన జగన్ విశ్వసనీయత గురించి చెపితే జనం నమ్మాలా అని ప్రశ్నిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు. బ్రహ్మం,పాండు,శివారెడ్డి, గుర్రప్ప,ప్రభాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రాజేశ్వరి క్లినిక్‌ను ప్రారంభించిన విజయసాగర్ రెడ్డి

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఎదురుగా స్థాపించిన రాజేశ్వరి క్లినిక్ ను రాజంపేట నియోజకవర్గ వైసీపీ నేత గాలివీటి విజయసాగర్ రెడ్డి మరియు వీరబల్లి మండల వైసీపీ నాయకుడు గాలివీటి వీర నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన జనాభా దృష్ట్యా వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోఉండాలనిఆ విధంగా వీరబల్లిలో ఇటీవల కాలంలో పలు ప్రథమ చికిత్సా కేంద్రాలు ప్రారంభం కావడం అభినందించదగ్గ విషయమని అన్నారు అందరు డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర సేవలు అందించాలని తద్వారా ప్రజల మన్నాలను పొందాలని వారు సూచించారు.కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు

## పీఎం కిసాన్ పై అవగాహన సదస్సు...



**బద్వేలు మేజర్‌న్యూస్:** సోమవారం బద్వేలు మండల పరిధిలో నీ బద్వేలు మండల పరిధిలోని బద్వేలు అర్బన్ రైతు భరోసా కేంద్రం నందు పీఎం కిసాన్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు కుమారి బిందు రాణీ, మన్నెం శిద్దారెడ్డి, రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం నాగరాజ సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ వారు మాట్లాడుతు ఈనెల 21 తేదీ లోపు పీఎం కిసాన్ లబ్ది కొరకు ఈ కెవై శీ ప్రక్రియ పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పాల్గొన్న రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఎన్.పి.సి.ఐ మ్యాపింగ్ కూడా.తప్పనిసరి సరి చేయాలి.బ్యాంక్ అకౌంట్, ఆధార్, మొబైల్ నంబర్ మ్యాపింగ్ చేసుకోవాలి లేకుంటే ప్రభుత్వ ప్రయోజనాలు అందవు ఏవైనా సందేహాలు ఉంటే రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలి. అలాగే 23తేది లోపు ఈ పంట నమోదు నిమిత్తం ఈ కేవైసి పూర్తి చేయలని సూచించారు.అనంతరం రైతు భరోసా ఛానల్ సబ్స్క్రిప్షన్,రైతు భరోసా మాసపత్రిక లను పంపిణీ చేయడం జరిగింది. రైతులు విత్తనాలు కొన్న తాలూకు బిల్స్,లేబుల్స్, బ్యాగ్ పంట కోత పూర్తయ్యే వరకు దాచి పెట్టుకోవాలి.ఏవైనా సమస్యలు ఉంటే కన్సుమర్ ఫోరమ్ ను ఆశ్రయించ వచ్చు.ఈపంట నమోదులో పంట రకం కూడా కరెక్ట్ గ పొందుపరిచ వచ్చును.రైతు భరోసా కేంద్రం లో ఎరువులు పుష్కలంగా ఉన్నాయి. రైతులు సద్వినియోగం చేసుకొన వచ్చునని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు తెలిపారు

## పోరుమామిళ్ల కవి శిఖామనులకు రవీంద్రభారతిలో బిరుదు ప్రదానోత్సవం

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కరీంనగర్‌కు చెందిన మహతి సాహితీ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ప్రపంచ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో మాతృభాష–మనుగడ అనే అంశంపై కవితా గానం చేసినందుకు పోరుమామిళ్ల పట్టణానికి చెందిన కవులు తుపాకుల శ్రీనివాసులు కుందారపు గురుమూర్తిలను మహతి సాహితి కవిశిఖామణి బిరుదుతో పాటు మెమెంటో ప్రశంసాపత్రం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, కార్యదర్శి డాక్టర్‌ఏనుగు నరసింహారెడ్డి,కేంద్రసాహితఅకాడమీ సంచాలక సలహాదారులు నాలేశ్వరం శంకరం,ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వస్వర్ణనంది అవార్డు గ్రహీత సాధనాల వెంకటస్వామినాయుడు,మహతిసాహితీసంఘ అధ్యక్షులు డాక్టర్ అడిగొప్పుల సదయ్య ,ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు ,తదితర అతిరథ మహారథుల ఆధ్వర్యంలోజరిగినకవిసమ్మేళనంలోవారి చేతుల మీదుగా కవులను ఘనంగా సన్మానించడంజరిగింది. కార్యక్రమంలో దేశ విదేశాల నుంచి వచ్చినటువంటి తెలుగు కవి పుంగవుల కవితా గానం రస రమ్య భరితంగా జరిగింది.



## కుక్కలదొడ్డి దగ్గర ప్రమాదంను తలపిస్తున్న గుంతలు

సోషల్ మీడియా ద్వారా ఏదైనా సాధ్యమే – సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని కుక్కల దొడ్డి దగ్గర గుంతల మయిమై , గమనించిన సామాజిక కార్యకర్త సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా మనం ఏదైనా సాధించ వచ్చు అని మరొకసారి నిరూపితమైంది ఆమె అన్నారు. కడప తిరుపతి హైవే నందు కుక్కలు దొడ్డి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాలకు ప్రమాదకరంగా మారిన గుంతను తాను గమనించి దానిని తాత్కాలికంగా పూడ్చి వేయడం జరిగిందని,అలా చేసిన ఆ వీడియోని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయగా, ఆ వీడియో కాస్త వైరల్ గా మారి లక్షలాదిమంది ఆ వీడియోను చూసి అలాగే వేలాదిమంది ఆ వీడియోను షేర్ చేశారు. అది కాస్త ప్రభుత్వం దృష్టికి వెళ్లినట్టుంది. ప్రభుత్వం స్పందించి ఆ గుంతను శాశ్వతంగా పూడ్చివేశారు, ఇది నా ఒక్కదాని విజయం కాదు సోషల్ మీడియాలో సామాజిక దృక్పథ కనపరుస్తున్న ప్రతి ఒక్కరి విజయం అని ఆమె పేర్కొన్నారు. తన వీడియోని షేర్‌చేసినప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సమాజంలో ప్రశ్నించడం రాజ్యాంగం కల్పించిన నైతిక హక్కుని అలాగే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె గుర్తు చేశారు.







## లబ్ధిదారునికి సమాచారం లేకుండా ఎలా ఇస్తారు

### – ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా

**వేంపల్లె మేజర్‌న్యూస్:** జగనన్న కాలనీలో ప్రభుత్వం లబ్ధిదారునికి ఇచ్చిన ఇళ్ల పట్టాను రద్దుచేసి ఇతరులకు ఎలా ఇస్తారని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ప్రశ్నించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె సచివాలయం-4 పరిధికి చెందిన దంపతులు షేక్ షఫీ, జమీలాకు చింతలమడుగు పల్లి జగనన్న లేఔట్ ల్లోని సర్వే నెం. 1385, ప్లాట్ నెం.242లో ఇంటి స్థలాన్ని ప్రభుత్వం కేటాయిం చిందన్నారు. అలాగే అందుకు సంబంధించిన ఇళ్ల పట్టాను లబ్ధిదారునికి అంద జేసిందన్నారు. అయితే లబ్ధిదారునికి ఎలాంటి సమాచారం కానీ, నోటీసు కానీ ఇవ్వకుండా వారి పేరుపైన ఉన్న ఇళ్ల పట్టాను రెవెన్యూ అధికారులు రద్దు చేశారన్నారు. అంతేకాకుండా ఆ ఇళ్ల పట్టాను వేరేవారికి కేటాయించడం జరిగిందన్నారు. దీనిపై తను స్థానిక తహసీల్దార్ కు ఈ విషయాన్ని స్పష్టం చేయగా.. కేవలం ఎన్నికల విధులకు ఇక్కడికి వచ్చానని, నేను ఏమి చేసేది లేదని, ఇలాంటి రద్దైనవి దాదాపు 400 పైగా ఉన్నాయని తహసీల్దార్ చెప్పారన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి పేదింటి కలను సాకారం చేసేందుకు అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప.. తన సొంత నియోజకవర్గమైన వేంపల్లెలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దేనికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇలాంటి అవకతవకలు జరిగిన వాటిపై దృష్టి సారించి, అర్హత కలిగి ఇళ్ల పట్టాలు మంజూరైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటిచర్యలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు, లబ్ధిదారు కుటుంబం పాల్గొన్నారు.

## ఓటు ప్రజాస్వామ్యంలో శక్తివంతమైనది

### ఎస్సై భాస్కర్ రెడ్డి



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ, వైఎస్ఆర్ జిల్లా నెహ్రూ యువకేంద్ర, ఆదేశాల మేరకు పీపుల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ 2 హక్కుల గురించి అవగాహన సదస్సు" నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ముఖ్య అతిథులు అయినటువంటి ఎస్ ఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కు "ఓటు", ప్రజాస్వామ్యంలో శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలంటే మంచి పాలకులు అవసరం అని, మంచి పాలకులను ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ ఓటే వజ్రాయుధం,ఓటు వేయకపోతే నీ భవిష్యత్ శూన్యం అవుతుందని యువతకు తెలిపారు. ఒకే ఒక్క ఓటుతో ప్రధాన మంత్రి పదవి కోల్పోయిన వారు ఉన్నా రని, ఒక్క ఓటు అధికారం చేపట్టిన వారు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు ప్రతి ఒక్కరూ ఓటురుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అగాపే ఫౌండేషన్ చైర్మన్ జాన్ మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరు వచ్చి ఎన్నికలలో ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకోవాలని దేశ భవిష్యత్తు సుపరిపాలన అందించే పాలకులపై ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ చలమయ్య, అగాపే ఫౌండేషన్ చైర్మన్ జాన్ జూటూరు విజయకుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





## మళ్ళీ జగన్ ప్రభుత్వం రావాలని కోరుతున్న ప్రజలు

**చెన్నూరు మేజర్ న్యూస్ :** జగనన్న ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అవి అలాగే కొనసాగాలంటే మళ్ళీ జగన్ ప్రభుత్వము రావాలని మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి అన్నారు.స్థానిక వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు మంచి జరిగితేనే తనకు ఓటు వేయమని అడిగే దమ్మున్న నాయకుడు చరిత్రలోజగన్మోహన్ రెడ్డి ఒక్కడేనన్నారు. అదివారం రాప్తాడులో జరిగిన సిద్ధం భారీ బహిరంగ సభకు జగన్మోహన్‌రెడ్డిపిలుపుతో అభిమా నులు, నాయకులు, కార్య కర్తలు లక్షలాదిమందితో జన సునామీ పోటెత్తిందన్నారు. వెల్లువలాతరలివెల్లినపార్టీశ్రేణులతో సభ కిక్కిరిసిపోయిందన్నారు.మళ్ళీ జగనన్న అధికారంలోకి వస్తున్నాడు అనడానికి రాప్తాడు సభను చూస్తే అర్థమవుతుందన్నారు.వై నాట్ 175 అని అంటున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా పనిచేసి జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని తెలిపారు.ఎప్పటి నుంచో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నా వారు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరారని వారి చేరికలను ఆ పార్టీ నాయకులు బలం అనుకుంటున్నారని అది కేవలం వాపు అన్న విషయాన్ని వారు గుర్తుం చు కోవాలన్నారు. వారి చేరికలతో పార్టీకి ఏమి నష్టం లేదన్నారు.వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తిరిగి మూడవ సారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ఆశాభావన్నీ వ్యక్తం చేశారు.ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం కార్యక్రమానికి తరలివచ్చి కార్యక్ర మాన్ని జయప్రదం చేసిన మండల నాయ కులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీపీల సురేష్ యాదవ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్ వి ఎస్ అర్,ముదిరెడ్డి సుబ్బారెడ్డి,అల్లి శ్రీరామ్మూర్తి, అన్వర్ భాష,టి.ఎన్ చంద్రారెడ్డి,పిచ్చయ్య,గుమ్మల మధుసూదన్ రెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,రామాంజనేయులు, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శత్రువులకు సింహస్వప్నం ఛత్రపతి శివాజీ మహారాజ్

### – భాజపా పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సొసైటీ కాలనీలో గల బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు.ఈ సందర్భంగా బర్నేపల్లె రవికుమార్ మాట్లాడుతూ శివాజీ మహరాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని హిందూ ధర్మం కోసం సమసమాజ నిర్మాణానికి మా చివరి రక్తపు బొట్టు వరకు అహర్నిశలు పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తూ ఇందుకుగాను కేంద్రంలో బీజేపీ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికిమావంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఛత్రపతి శివాజీ మహా రాజ్ హైందవ జాగృతికి, భారతీయుల హిందూ సంరక్షణకి ఎంతో కృషి చేశారని వివరించారు.అనేక యుద్ధాలు చేసి హిందూ సామ్రాట్‌గా పేరు తెచ్చుకున్నారని, మహా వీరుడు ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందూ సంస్కృతి,హైందవ ధర్మ రక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకు ఛత్రపతి శివాజీ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల్లో శివాజీ ఒకరని,శివాజీ యువతకు స్ఫూర్తిదాయ కులని చెప్పారు.శివాజీని ఆదర్శంగా తీసుకుని యువకులంతా దేశ రక్షణకు,హిందూ రక్షణకు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కోసూరి భవాని, మురళి మోహన్,కొండయ్య, వెంకట రమణ,రెడ్డి, సంతోష్,శంకర్ రెడ్డి,పవర్ బాబు దివాకర్, మల్లికార్జున, మల్లయ్య నాయక్,తేజశ్రీ, గణపతి, జిల్లా కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం యాదవ్,పూల నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధం సభ విజయవంతానికి కృషి చేసిన వైయస్ కుటుంబీకులకు- నాయకులకు కృతజ్ఞతలు

### పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** రాప్తాడులో ఆదివారం జరిగిన ముఖ్య మంత్రివైఎస్‌జగన్మోహన్ రెడ్డి నిర్వ హించిన సిద్ధం సభను విజయ వంతానికి కృషి చేసినపులివెందుల మున్సిపాలిటీ నాయకులకు ,కార్య కర్తలకు, కౌన్సిలర్లకు, వైయస్సార్ కుటుంబ సభ్యులకు, మహిళలకు ప్రతి ఒక్క వార్డుకార్యకర్తలకులీడర్లకు పేరుపేరు నా కృతజ్ఞతలు తెలుపుతున్నామని మున్సిపల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అనంతపురం జిల్లాలో రాప్తాడు సిద్ధం సభకు వెళ్లి విజయవంతం చేసి ఆయా వార్డుల కౌన్సిలర్ల, కో ఆప్షన్ల నాయకుల పర్యవేక్షణలో సురక్షితంగా ఇంటికి చేరుకున్న ప్రతి ఒక్కరికి మరీ మరీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోవు ఎన్నికలలో ఇదే ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా జగన్ రెడ్డికి అండగా నిలిచి మళ్లీ మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పిలుపునిచ్చారు.

## 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవలెను




**మైదుకూరు మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవలెనుభారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలోశ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ బద్వేల్ రోడ్డు, మైదుకూరు నందుఓటరు నమోదు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ "బాబా ఫక్రుద్దీన్" కాలేజీ యువతి, యువకులను ఉద్దేశించి మాట్లాడుతూదేశ భవిష్యత్తు భద్రత ఈ దేశ "యువత" చేతిలో ఉంది కావున 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించి సమర్థవంతమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని అన్నారు.కాలేజీ యువతీ యువకుల చేత "ఓటర్ ప్రతిజ్ఞ" చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివ శంకర్, జన విజ్ఞాన వేదిక జిల్లా సాంస్కృతిక కన్వీనర్ ఖాజా హుస్సేన్,మోతే ఉపేంద్ర, నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ సురేంద్ర, కళాశాల అధ్యాపకులు చంద్రమోహన్ రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.



## గ్రామలలో ప్రతి ఒక్కరికి ఉపాధి



ఉపాధి సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఏపీ డి మధుబాబు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో సోమవారం ఏపిడి మధుబాబు క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని కూలీల వలస నివారణకు విరివిగా ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఏపీడి క్షేత్ర సహాయకులకు సూచించారు.ఉపాధి హామీ పనులులో రైతులకు ఉపయోగపడే పండ్ల తోటల పెంపకం, చెరువుల ఆయకట్టు కాలువలు మరమ్మతులు, మూగజీవాలకు తాగునీటి సౌకర్యానికి ఇంకుడు గుంతల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాలలోని ప్రభుత్వ స్థలాలతో బాటు పాఠశాలలు, సచివాలయాలు, ప్రభుత్వ భూములలో మొక్కల పెంపకం చేపట్టి సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పురాతన బావుల పూడికతీతలు, భూగర్భ జలాల పెంపుకు ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప,ఇంజనీర్ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ సిబ్బంది రామచంద్ర, ఆయేషా క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


రోడ్డుపై నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, ప్రజా సంఘాలు..

**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** రాప్తాడు లో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిని శిక్షించాలని సోమవారం బి. కొత్తకోట నగర పంచాయతీలోని జ్యోతి బస్టాండ్ లో జర్నలిస్టులు, అఖిలపక్ష నాయకులు, నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, తంబళ్లపల్లి నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కుడుం శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులుసాయినాథ్,ఎమ్మార్పీఎస్ నాయకులు దుమ్ము చిన్న, బాస్ నాయకులు సచిన్, కాంగ్రెస్ నాయకులు కొండకిందపల్లి కృష్ణారెడ్డి, బిజెపి నాయకులు రవీంద్ర, సిపిఐ నాయకులు సలీం భాష, రఘునాథ్, బషీర్ ఖాన్, మాట్లాడుతూ ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం బహిరంగ సభలో విధులు నిర్వహిస్తున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులపై పోలీసులు చర్యలు తీసుకోక పోవడం వలన దాడులు జరుగుతున్నాయని వారు తెలిపారు. అనంతపురం పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, కాంగ్రెస్, సిపిఐ, బాస్, ఎమ్మార్పీఎస్, బిజెపి, ప్రజా సంఘాల, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్
**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం
**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## సంచార జాతులను గుర్తించాలి



**కలికిరి మేజర్ న్యూస్ :** సంచార జాతులను రాజకీయపరంగా రాజకీయ పార్టీలు గుర్తించాలని సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని ఆర్ ఎన్ ఆర్ కళ్యాణ మండపం నందు సంచార జాతుల అభివృద్ధి మండలి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సంచార జాతుల హక్కుల సమాజ భేటీ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ "ఇప్పటివరకు ఈ 70 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ సంచారజాతుల కోసం పనిచేయలేదు, కావున త్వరలో ఆంధ్రప్రదేశ్ లో జరగబోయే ఎలక్షన్స్ లో మన ఓట్లు మనమే వేసుకోండి అని పిలుపు ఇవ్వడం జరిగింది. మా యొక్క ముఖ్యమైన డిమాండ్లు పార్టీ అట్రాస్ట్ చట్టం రిజర్వేషన్ 12 శాతం శాశ్వత డిఎన్టి కమిషన్ కల్పిస్తూ ఇంకా రాజ్యాంగపరంగా రావలసిన చట్టాలను, కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మా సంచార జాతులు జనాభా లెక్కలు తేలుస్తూ ఇచ్చిన కార్పొరేషన్లు తక్షణ నిధులు ఇవ్వాలి. సంచార జాతులకు ఉచితం గా ఇండ్లు కట్టించి ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా సంచార జాతులు రక్షణ చట్టం కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ సంచార జాతులు జనాభా సుమారు 70 లక్షలు మంది ఉన్నారు. అలాగే మా జనాభా సంఖ్య ప్రకారం రాజకీయం ప్రకారం ఒక ఎంపీ సీటు ఒక ఎమ్మెల్యే సీటు ఇచ్చి గౌరవించాలి.అలాగే రాజకీయ సంచార జాతులు రాజకీయ పార్టీ సెల్ ఏర్పాట్లు చేస్తే గౌరవించాలి. మాయీ న్యాయ పరమైన డిమాండ్లు ఏ రాజకీయ పార్టీ అయితే పాటిస్తామని హామీ ఇస్తుందో, వారికిమాసంచార జాతులు కట్టుబడి పని చేస్తాయి. లేనిపక్షంలో ఇప్పుడు రాష్ట్రంలో జరగబోయే ఎలక్షన్స్‌లోమనఓట్లు మనమే వేసుకుం దామని సంచార జాతులు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోట లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కటారి రవీంద్ర, రాష్ట్ర కోశాధికారి సుబ్రహ్మణ్యం,రాష్ట్ర సహాయక కార్యదర్శి చిత్తూరు జిల్లా అధ్యక్షులు గోవిందు సంపంగి, జిల్లా కార్యదర్శితోటరాజా, ఈ కార్యక్రమంలో నూతనంగా జిల్లా కమిటీ సభ్యులు 12 మంది అన్నమయ్య జిల్లా చైర్మన్ గా గోవిందు వెంకటరమణ, నూతనంగా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు పసుపులేటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## విద్యార్థి దశ జ్ఞాపకాలు ఎంతో మధురం

– పూర్వ విద్యార్థుల కలయిక



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలో జ్ఞాపకాలు ఎంతో మధురమైనవని పూర్వ విద్యార్థులు ఒంటిమిట్టలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం సంతోషకరమని భాకరాపేట జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అన్నారు. మండలకేంద్రమైన ఒంటిమిట్ట కోదండ రామస్వామి ఆలయం ఆవరణంలో ఆదివారం 1986–87 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు పరిచయ కార్యక్రమం నిర్వహించి వారు వారి పిల్లల స్థితి గతులను వివరించారు. ఏపీ టూరిజం లో మధ్యాహ్నం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు అనంతరం చిరు కానుకలు ఇచ్చిపుచ్చుకున్నారు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 36 సంవత్సరాల తర్వాత ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని వారన్నారు. అప్పటి పదవ తరగతి తోటి విద్యార్థులు ఐదుగురు మరణించడంతో వారి ఆత్మకు శాంతి కలగాలని కొన్ని నిమిషాల పాటు మౌనం పాటించారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## లింగాల మండలంలో వాలంటీర్లల సన్మాన సభ

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు గ్రామ వాలంటీర్లకు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాడు రమాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ వాలంటరీ వ్యవస్థను ఎన్నటికీ మరువలేనిదని ఆమె కొనియాడారు. గత ప్రభుత్వాలలో అవ్వ తాతలకు పింఛన్ తీసుకోవాలన్న చాలా కష్టంగా ఉండేది ఎంపీడీవో తేజస్నా మాట్లాడుతూ ఈ వాలంటరీ అనేది గ్రామాలలో మరువలేనిదని అన్నారు. మేము ఏ టైంలో అయినా ఈ పని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలంటేవాలంటరీ ముందుంటారు. ప్రజలు ఏ పని కావాలన్నా ఆఫీసుల చుట్టూ తిరగకుండా ఈ వాలంటరీ అందరికీ అందుబాటులో ఉండి సేవలందియడం వారికి వారే సాటని ఆమె కొనియాడారు. వైఎస్ఆర్సిపి నాయకులు మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ వాలంటరీలను ఏ ప్రభుత్వం వచ్చినా చిరస్థాయిగాఈ వాలంటరీలను మరువ లేనిదని అన్నారు. కరోనా వచ్చిన టైంలో ఎవరికైనా కరోనా వస్తే ఆ ఇంటిలో వారే భయభ్రాంతులకు గురయ్యారు కానీ మన వాలంటరీలు ధైర్య సాహసాలతో వారికి ప్రభుత్వ సలహాల మేరకు వారికి మెడిసిన్ ఇవ్వడం కానీ వారికి మీకు మేమున్నాం నీకు ఏమీ కాదు మన ప్రభుత్వం ఉంది అని వారికి ధైర్యం చెప్పడం వారి గురించి ఇలాంటివి చెప్పుకుంటా పోతే ఈ వాలంటరీ ల ను ఎప్పటికీ మరువలేమని వారన్నారు. అనంతరం వాలంటరీలకు సన్మానం నిర్వహించారు. పార్నపల్లి గ్రామ సచివాలయం నుంచి వాలంటరీ మంగపట్నం హరీష్‌కు సేవా రత్నగా సత్కరించారు. కోమన్నోతల సచివాలయం సంబంధించి వసుంధర కళ్యాణ్ కి సేవ రత్న గా శాలువాగప్పిసత్కరించారు. కామసముద్రం సచివాలయం నుంచి సాకే సావిత్రికి సేవరత్న గా ఆమెను శాలువాగప్పి సత్కరించారు ఇప్పట్ల కాకర్ల బాబును సత్కరించారు. బోనాల గ్రామం నుంచి వెన్నెల హరేంద్రను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్రిబుల్ వన్ రెడ్డి, ఏవో లోకేష్, వైసిపి నాయకులు సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.



## ప్రజల సహకారంతో టిపిడి అధికారంలోకి వస్తుంది

**ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్‌న్యూస్ :** రాబోవు ఎన్నికల్లో ప్రజల సహకారంతో టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రజల కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.సోమవారం ఉదయం స్థానిక 11వ వార్డు వీధుల్లో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం చేశారు, ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు కష్టాలు చవిచూసారన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలే బాగుపడ్డారన్నారు. త్వరలో టిడిపి ప్రభుత్వం వస్తే ప్రజల కష్టాలు తీరిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈవి సుధాకర్ రెడ్డి, వార్డు ఇంచార్జి నల్లబోతుల నాగరాజు, ఆవుల దస్తగిరయ్య పాల్గొన్నారు.



# టిడిపీలో చురుకైనా నాయకుడు రాటకొండ రాజేష్

– నిమ్మనపల్లె సర్కిల్ టిడిపి కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : టిడిపి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ కోసం నిరంతరం శ్రమించే పసుపు సైనికుడు,సేవా కార్యక్రమాలకు చిరునామా అయిన ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాటకొండ రాజేష్ మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే వెంకటేష్ ఆకాంక్షించారు.సోమవారం నిమ్మనపల్లె సర్కిల్ ఆర్‌జే వెంకటేష్ కార్యాలయంలో టిడిపి నాయకులు,కార్యకర్తల మధ్య ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు.మదనపల్లె నియోజకవర్గం టిడిపి నాయకులు,కార్యకర్తలు పుట్టిన రోజు శుభకాంక్షాలు తెలియజేశారు. ఆర్.జే.వెంకటేష్ ఆద్వర్యంలో దుశ్శాలువతో సన్మానించి పూలమాలలు వేసి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం శ్రమించే ఐటిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాటకొండ రాజేష్ పార్టీ కోసం అహర్నిశల శ్రమిస్తారని కొనియాడారు.పార్టీ కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహించిన ముందుగానే వుండి చురుకుగా పాల్గొనడం,సోషియల్ మీడియాలో చురుకుగా వుంటూ పార్టీ పటిష్ఠం కోసం పని చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాటకొండ మధుబాబు,రాటకొండ గగన్,విజయమ్మ,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎపిజెఎసి ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా విజయవంతం చేయండి

ఎపి జెఎసి చైర్మన్ వెంకట రమణ

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్** : ఎపి జెఎసి ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఆర్థిక బకాయిలు,సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి జిల్లా కేంద్రం,కడప కలెక్టరేట్ వద్ద రేపు అనగా నేడు మంగళవారం లిర్యాలీలి లిధర్నాలి నిర్వహించడం జరుగుతుంది. కావున ఎన్జీవో కార్యాలయం, రాజంపేట నుంచి రేపు ఉదయం 8.30 గంటలకు బయలుదేరడం జరుగుతుంది ప్రతి ఉద్యోగి, ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ తప్పక పాల్గొని విజయవంతం చేయాలనియస్.వెంకట రమణ, ఎపి జెఎసి చైర్మన్, రాజంపేట ఒక ప్రకటన లో తెలిపారు.

# ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పై దాడి చేయడం హేయమైన చర్య



సమావేశంలోమాట్లాడుతున్న డిఓఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** విలేకరులపై దాడి అప్రజా స్వామీకం అని పత్రికా సోదరుల పై దాడులు చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చూడాలన డివైఎఫ్ఐ కార్యదర్శి వీరనాల శివకుమార్‌తీవ్రంగాఖండిం చారు.ఈసందర్భంగాశివకుమార్ మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై ఆది వారం అనం తపురంలో వైకాపా ఏర్పాటుచేసిన సిద్ధం కార్యక్రమంలో జరిగిన దాడిని త్రీవంగా ఖండి స్తున్నాము.ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా మీడియా కీలక పాత్ర వహిస్తుంది అన్నారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం మీడియా అని అటు వంటి మీడియా కు రక్షణ లేకుండా పోయింది అన్నారు.ప్రభుత్వాలు మారినా సమస్యలను ప్రజల దృష్టికి తెచ్చే తరుణంలో ఇలాంటి దాడులు,ఘటనలు జరగడం దురదృష్టకరం అన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన డివైఎఫ్ఐ యువజన సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.

# విద్యార్థులకు ఆత్మ విశ్వాసం, నమ్మకం, ధైర్యం విజయానికి పునాదులు

విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ,పాటలు ,మాటలలో నైపుణ్యం పొందండి -జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

విద్యార్థులు సమాజం గురించి,పేదరికం గురించి ,తల్లిదండ్రుల కష్టాల గురించి అవగాహన చేసుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలి



**కడప మేజర్ న్యూస్** : మండల కేంద్రములోని కాజీపేట కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంను సందర్శించి అక్కడ చదివే విద్యార్థులతో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి, మరియు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి సమావేశమై విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలు చేరుకోవడానికి ప్రేరణాత్మకమైన సందేశాన్ని ఇచ్చారు ఇందులో ప్రధానంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, జ్ఞానం గురించినఆస్తిమరొకటిలేదని ఈ సమాజంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి చదువు జ్ఞానమే మార్గాలని ఆ చదువును ఏకాగ్రతతోటి ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంపెట్టుకునిఆలక్ష్యసాధనకోసం శ్రమ పట్టుదల సాధన లను ఆయుధాలుగా మల్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన తెలిపారు అదే విధంగా ప్రతి విద్యార్థి విద్యార్థి దశనుండే చదువుతోపాటు ఆటలు, పాటలు, మాటలు మరియు సంగీతం సాహిత్యం పైన అవగాహన పెంపొందించుకొని పరిపూర్ణమైన విద్యార్థులుగా తయారయ్యి భవిష్యత్తులో భావితర పౌరులుగా మరియు సమాజ నిర్దేశకులుగా తయారు కావాలని ఆయన తెలిపారు అదే విధంగా ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు చేరుకొని మీరు చదివిన పాఠశాలకు మీరే ముఖ్యఅతిథిగా విచ్చేసే రోజులు రావాలని ఆయన తెలిపారు. ఈ సమాజంలో మీ తల్లిదండ్రులకు పేదరికం పోవాలన్నా గౌరవం ఉండాలన్న సముచిత స్థానం ఉండాలన్న మీకు పదిమంది నమస్కారం పెట్టాలన్న చదువు జ్ఞానం ఒకటే మార్గమని దానికోసం నిరంతరంగా లక్ష్యం సాధించేవరకు అలుపెరగని పోరాటం చేయాలని తద్వారా ఈ సమాజంలో గుర్తింపు గౌరవం ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి సమాజంలో ఎదుర్కొనే అవమానాలను మరియు పేదరికం దృష్టిలో పెట్టుకొని ప్రతి విషయాన్ని పాజిటివ్గా ఆలోచించి సమాజంలో జరిగే సంఘటనల గురించి పేదరికం గురించి మరియు మీ తల్లిదండ్రుల గురించి చదవాలని తద్వారా ప్రతివిద్యార్థికిఒకలక్ష్యంఏర్పడుతుందనిఆ లక్ష్య సాధన కోసం కృషి చేసినప్పుడు విజయం మిమ్మల్ని వరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భార్గవి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# జడ్పీ ఉన్నత బాలికల ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ వితరణ

**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్ :** రాజంపేట జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలకు రాజంపేట మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ బాషా తన సొంత డబ్బుతో పాఠశాలకు సోమవారం మైక్ సెట్ ను వితరణ చేయడం జరిగింది. తాను చదువుకున్న స్కూలు కు ఉన్న మైక్ చెడిపోయి ప్రార్థన సమయంలో ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకుని కొత్త మై కొని మైక్ సెట్ ను సోమవారం పాఠశాల హెచ్ఎం జయలక్ష్మి కి ప్రార్థన కార్యక్రమం సమయంలో



అందించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎస్ ఎం డి కరీం గౌస్ బాషాను శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా మండల కోఆప్షన్‌నెంబర్ సయ్యద్ గౌస్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని కొనియాడారు. నాను నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలకు అన్ని వసతులు మరియు సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడంగొప్పకార్యక్రమం అని విద్యార్థు లకు ఉచితంగా యూనిఫామ్ పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు అందిస్తున్నారని అంతేకా కుండా విద్యార్థులకు నాణ్యత కలిగిన రుచి కలిగిన భోజనాన్ని ఉచితంగా అందించడం జరుగుతా ఉందని విద్యార్థులు ఈ సౌకర్యా లను అన్ని ఉపయోగించుకొని మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయలక్ష్మి, చైర్మన్ ఎస్ ఎన్ డి కరీం , పాఠశాల ఉపాధ్యాయులు అమల, ఆదిలక్ష్మి, స్థానిక ముస్లింమైనార్టీనాయకులు ముజఫర్ అహ్మద్,యస్ జి ఈ నాయ తుల్లా, మోసిన్ ఖాన్ పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడులు చేయడం దారుణం:టిడిపి నాయకులు గుదే నాగార్జున



**వీరబల్లి మేజర్‌న్యూస్** : నేటి సమాజంలో సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయటం దారుణమని టిడిపి నేత గుదే నాగార్జున అన్నారు. ఆదివారం అనంతపురం ముఖ్యమంత్రి సమావేశంలో ఆంధ్రజ్యోతి వీడియో గ్రాఫర్ పై దాడి చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ సమాజంలో జరుగుతున్నటువంటి సంఘ టనలు ప్రచురిస్తూ ప్రజా సేవ కొరకు పనిచేయడం జరుగుతున్నదని గుదే నాగార్జున అన్నారు. ఇలాంటి తరుణంలో రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా రాను రాను జర్నలిస్టులపై దాడులకుపాల్పడుతూజర్నలిస్టులను హతమార్చడం జరుగుతున్నదని ఈ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి దారుణాలను అరికట్టవలసినటువంటి బాధ్యతకేంద్రరాష్ట్రప్రభుత్వాలపైనఉన్నదని అన్నా రు.చాలీచాలని జీతాలతో తమ జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తూప్రజలకుసేవలుఅందిస్తున్న జర్నలి స్టులపై ఇలాంటి సంఘటనలు జరగటం దారుణ మన్నారు. ఇటీవల కాలంలో సమాజంలో వర్కింగ్ జర్నలిస్టులు చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం గుదే నాగార్జున ఈ కార్యక్రమం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి దుర్మార్గం

– బాధ్యులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

– మదనపల్లె ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు జి.రమేష్ బాబు,ట్రెజరర్ ఏ.కిరణ్ కుమార్




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాప్తాడు వద్ద వైసీపీ నిర్వహించిన సిద్ధం భహిరంగ సభలో ఓ దినపత్రిక ఫోటోగ్రాఫర్ కృష్ణపై వైకాపా మూకలు దాడి చేయడం అత్యంత దుర్మార్గపు చర్య,పిరికిపందల చర్య అని మదనపల్లె ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు జి.రమేష్ బాబు,ట్రెజరర్ ఆకుల కిరణ్ కుమార్ పేర్కొన్నారు.దాడిని తీవ్రంగా ఖండిస్తు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మదనపల్లె ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న పోటో గ్రాఫరుపై దాడి చేయడం అత్యంత బాధాకరమన్నారు. ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం సమర్థనీయం కాదు,జర్నలిస్టుగా తమ వృత్తి ధర్మంలో భాగంగా రాజకీయ బహిరంగ సభలలో పాల్గొంటుంటారు.జర్నలిజం వారి వృత్తి,దానిని రాజకీయ కోణంలో చూడడం సరికాదు,పనిచేసే ఉద్యోగులపై దాడి చేయడం ఏ మాత్రం మంచిది కాదన్నారు.భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉందన్నారు.ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలని,పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ దాడి సంఘటనను మదనపల్లె ప్రెస్‌క్లబ్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా..




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అట్లూరు. గోపవరం మండలాల్లోని సోమశిల మనకప్రాంత వాసులకు ఇంటి స్థలాలు. భూములు ఇవ్వాలంటూ సోమవారం బద్వేల్ రూరల్ సిపిఎం కార్యదర్శి డి వెంకటేష్ వారి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ధర్నానుఉద్దేశించివెంకటేష్ మాట్లాడుతూ అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం రంగం పల్లె చలం గారి పల్లె ఎస్సీ ఎస్టీ బీసీలకు అట్లూరు క్రాస్ రోడ్‌లో మునక ప్రాంత వాసులకుఇంటి స్థలాలు భూములు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు రంగం పల్లె దళితులకు ఇచ్చిన సర్వేనెంబర్ 17 79 గత ప్రభుత్వంలో 80 మందికి బికేట్ పట్టాలు ఇచ్చారని అదే విధంగా కలెక్టర్ అనుమతి లేకుండ మూడు సెంట్లు స్థలాన్ని రెండు సెంట్లు మార్చుకొని దొంగ అనుబంధ పారాలను సృష్టించుకుని గతంలో విఆర్ఓగా పనిచేసే వారి ఫోర్జరీ సంతకాలతో దొంగ అనుబంధ పారాలను తయారు చేసుకొని అనేకమంది భూకబ్జాలకు పాల్పడుతూ మరో కొంతమంది దొంగ దీపారాలను ఏర్పాటు చేసుకొని సెటిల్మెంట్లు చేసుకుంటూ వాము పక్ష నేతలపై ఆరోపణలు చేయడం తగదన్నారు గోపవరం మండలం మునక ప్రాంతవాసులకు సర్వే నెంబర్ 16,63,16 62 పి.పి.కుంట దగ్గర వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాల మంజూరు చేయకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడతా మని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జయరాజు రాంబాబు ఓబులేష్ అట్లూరు మండలం నాయకులు లక్ష్మీదేవి అంజనమ్మ సుబ్బమ్మ గోపవరం మండలం కార్యదర్శి కదిరయ్య నరసింహులు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం అమానుషం

### ఆర్డీవో కార్యాలయం ఎదుట విలేకరుల నిరసన



ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న విలేకరులు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడు దగ్గర సిద్ధం ప్రోగ్రాం కు కవర్ చేస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైసీపీ నాయకులు దాడి చేయడం అమానుషమని సోమవారం నాడు జమ్మలమడుగు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు నిరసన తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు విలేకరులపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఒకవైపు చెబుతున్నప్పటికీ వైసీపీ నాయకులు పత్రికా స్వేచ్ఛను హరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నారన్నారు నిజంగా పత్రిక స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ ఉంటే వెంటనే దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని విలేకరులు కోరారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా చూడాలని తెలిపారు ఈ నిరసనకు సిపిఎం నాయకులు సిపిఐ నాయకులు మద్దతు తెలిపి నిరసన తెలిపారు అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏవో కు సంకట లక్ష్మమ్మకు వినతిపత్రం అందించారు ఆర్డీవో కార్యాలయం నుంచి డిఎస్పి కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం డిఎస్పి యశ్వంత్ కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా విలేకరులు సిపిఎం సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు



కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న విలేకరులు కమ్యూనిస్టు నాయకులు

## మీడియాపై దాడి 'సంస్కృతి'గా మారకూడదు

### అమరావతి అక్రిడేటెడ్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.అభినయ్



**రాయచోటి, మేజర్ న్యూస్:** సమాచార సేకరణలో ప్రధాన పాత్ర పోషిస్తూ నీతిగా, నిజాయితీగా, నిర్భయంగా రాసే పత్రిక రచయితలపై కొన్ని రాజకీయ శక్తులు దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా "అమరావతి అక్రిడేటెడ్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ అసోసియేషన్ "రాష్ట్ర కార్యదర్శి ఎస్. అభినయ్ అభివర్ణించారు. అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద జరిగిన సిద్ధం జగన్ బహిరంగ సభకు కవరేజ్ కోసం వెళ్ళిన జ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైకాపా కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. జరిగిన దాడిని ఆయన ఖండిస్తూ.. నైతిక విలువలు, వృత్తి ప్రమాణాలు పరంగా ఏపీ మీడియా రంగం ఎవరికి తీసిపోదన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే పత్రిక సంస్థల జర్నలిస్టులపై నైతిక విలువలను మరిచి రాజకీయ నాయకులు దాడి చేయడం కడు శోచనీయమన్నారు. పాత్రికేయులపై, పత్రిక సంస్థలపై దాడులు చేయడం సంస్కృతిగా మారకముందే దీనిని వెంటనే ప్రభుత్వం నివారించాలని పత్రికా స్వేచ్ఛను కాపాడాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా భవిష్యత్తులో ఇలాంటిదాడులుపున రావృతం కాకుండా ఉండాలని ఆయన ప్రభుత్వానికి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు నాయకులపై ఇబ్బంది కలిగించే వార్తలు రాసినప్పుడల్లా నాయకులు మీడియాపై ధ్వజమెత్తడం, ఆ వెంటనే దాడులు జరపడం వంటి సంస్కృతి మారాలని పత్రిక జర్నలిస్టులు, ఫోటో గ్రాఫర్ల రక్షణకు ప్రత్యేక చట్టం అవసరం అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు, పాత్రికేయులను తిట్టినా, బెదిరించినా, లేదా కొట్టినా 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష లేదా 50,000/-రూపాయల జరిమానాకు శిక్షార్హుల వుతారని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పు 23 నవంబర్ 2003 లో ఒక కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసి నా రాజకీయ నాయకుల్లోమార్పురాకపోవడంబాధాకరమనారు. ఈ తీర్పుతో జర్నలిస్టులు వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాలు నేతలు సీనియర్ జర్నలిస్టులు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఆవనిస్తూ సంతోషం వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దీనివల్ల రాజకీయ నాయకులు నుంచి ఒక ఇంత రక్షణ ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. నాయకులపై ఇబ్బంది కలిగించే వార్తలు రాసిన ప్పుడల్లా కొందరు మీడియాపైధ్వజమెత్తడం, ఆపై దాడి చేయడం సంస్కృతిగా మారకముందే నాయకుల్లో మార్పు రావాలన్నారు.

## విలేకరుల మీద దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### – వేలూరు శ్రీనివాస్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్ :** జర్నలిస్టులపై అధికార వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు దాడి చేయడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల మాట్లాడుతూ రాప్తాడు సీఎం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై అధికార వైసిపి కార్యకర్తలు పాశవికంగా భౌతిక దాడులు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అధికారం ఉందని అహంతో జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అని అభివర్ణించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో అటు ప్రతిపక్షాలను, ఇటు మీడియా మిత్రులను అణగ దొక్కడానికి పలు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్తలు రాస్తున్న విలేకరుల పై దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. విలేకరుల పై దాడి చేసిన వారిని కఠినంగా



శిక్షించాలని తమ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ పై దాడి హేయమైన చర్య



జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంచెట్టి నాగార్జున

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడు నందు జరిగిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైసీపీ కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అని జమ్మలమడుగు జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పత్రిక స్వేచ్ఛను హరిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నిజంగా పత్రిక స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుంటే వెంటనే దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జనసేన పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కడప డిస్ట్రిక్ ప్రోగ్రాం కమిటీ పవన్ కుమార్ రావు జనసైనికులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ఏపి జెఏసి ఉద్యోగుల మహా ధర్నా విజయవంతం చేయండి

**కడప సిటీ మేజర్ న్యూస్ :** ఏపీ జెఏసి ఆధ్వర్యంలో కడప మహావీర్ సర్కిల్ నుండి ర్యాలీగా వెళ్లి కడప కలెక్టరేట్ వద్ద ఉదయం 10.30గంటల నుండి జరుగు మహా ధర్నా కార్యక్రమానికి,జెఏసీ ఇంచార్జిగా కడపకు ఏ పి జేఏసీ డిప్యూటీ సెక్రటరీ జనరల్, యన్ జి వో ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శ్రీ కె వి శివారెడ్డి గారు ఇంచార్జిగా వస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లా అన్ని తాలూకాల కడప టౌన్‌లో పనిచేసే ఉద్యోగులు భారీ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక,వార్డు,సచివాలయం,ఉద్యోగులు,పెన్షనర్లుహాజరై,మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా జెఏసి చైర్మన్ బి శ్రీనివాసులురాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవికుమార్,తెలిపారు. డియర్ కామ్రేడ్స్ ఈనెల 14వ తేదీ నుంచి జరుగుతున్న నిరసన కార్యక్రమాలు ఒక ఎత్తు అయితే రేపు కడప లో20 వ తేదీ జరుగు ధర్నా కార్యక్రమం విజయవంతం చేయడం మరో ఎత్తు, మన డిమాండ్స్, సమస్యల పరిష్కారం కావాలంటే మనఐక్యత ప్రభుత్వానికి చూపించాలి ,రేపటి కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటూ.

## జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా యన్. రామ మల్లేశ్వరెడ్డి నియామకం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీయువజనవిభాగం జిల్లా ప్రదాన కార్యదర్శిగా ఎన్ రామ మల్లేశ్వర్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరియు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు పదవిరావడాని కి సహకరించిన పార్టీ నాయకులు ములిబలరామిరెడ్డి , మూలిరామ సుబ్బాద్ధికి వీరందరికీముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో నేను పులివెందుల నియోజకవర్గ ఎంపిటి , సి వై అపోషి యషన్ మెసిడెంట్‌గా, జిల్లా జాయింట్ సెక్రటరీగాను పార్టీకి సేవలు అందించడం జరిగిందని, నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ వె.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ 2024 సంవత్సరంలో అధికారంలోకి వచ్చేటందుకు నావంతు శయా శక్తుల కృషి చేయగలనని తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లా అధ్యక్షులు సురేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందని, వైయస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ మల్లేశ్వర్ రెడ్డి తెలియజేశారు.

## ఆంధ్రజ్యోతి జర్నలిస్టు ఫోటోగ్రాఫర్‌పై దాడి అమానుషం

### –యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్



**బద్వేల్ మేజర్‌న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం సభలో ఆంధ్ర జ్యోతి జర్నలిస్టు ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడి అమానుషమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి జర్నలిస్టు ఫోటోగ్రాఫర్‌పై అల్లరి మూకలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సభలోనే దాడి జరగడం గర్హనీయమన్నారు. జర్నలిస్టు ఫోటోగ్రాఫర్ ను తీవ్రంగా గాయపరిచిన మూకలపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పాత్రికేయునిపై జరిగినదాడినిప్రజాస్వామికవాదులంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# చిట్వేల్ పాఠశాల వంటశాలలో మార్పు రాకపోతే ధర్నాకు సిద్ధం



**చిట్వేలు మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలులో ప్రజలకు ఉపయోగపడే సమస్యల పరిష్కారం కోసం సామాజిక స్పృహ ఉన్న ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలి కానీ దురదృష్టం చిట్వేలి పాఠశాల వంటశాలపై ఏ సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సంస్థలు దృష్టి పెట్టలేదు మొట్టమొదటిసారిగా స్పందించిన సమస్త ఏఐసీసీ టి యు ప్రజా సమస్యల పట్ల అలుపెరగని పోరాటం చేయడం మా ఉద్దేశమని వారు తెలియజేశారు. అన్నమయ్య జిల్లా ఏఐసిసిటియు జిల్లా కన్వీనర్ దాసరి జయచంద్ర, సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు తిప్పన ప్రసాద్ వారు ఇవాళ చిట్వేలు లో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు తెలుసుకుని వారు మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1500 మంది విద్యార్థిని విద్యార్థులు 44 మంది బోధన సిబ్బందితో జిల్లాలోనే రెండవ స్థానంలో నిలిచిన చిట్వేలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయినప్పటికీ సరి అయిన వంటగదిలేక వంట చేసే కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు కాగా కొంతకాలం నుంచి లోపల గోడలు చీలిపోవడం పైకప్పు రేకులు తుప్పు పట్టడంతో వంటను చేసే మధ్యాహ్న భోజన కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు . ఇది ఏమిటి అని హెచ్ఎం పురుషోత్తమ రెడ్డి అడగగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాము అని తెలియజేస్తూ వాళ్లు సానుకూలంగా స్పందించి వచ్చే నెల కల్లా వంటగది ఏర్పాటు చేయిస్తామని మాట ఇవ్వడం జరిగింది. లేనియెడల కార్మికులందరినీ ఏకం చేసి ఏఐసిసిటియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. మధ్యాహ్నం భోజన కార్మికులు గత 23 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీలను నడుపుచున్నారు వీరికి ఇప్పటికీ సరైన గుర్తింపు లేదని, ఇప్పటివరకు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ ఛార్జీలు పెంచలేదు. చాలీచాలనిమెస్చార్జిలతోఏజెన్సీలనునడపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. జగనన్న గోరుముద్ద పథకంలో ఎప్పటికప్పుడు కొత్త మెనూ అమలు చేయడం వల్ల మధ్యాహ్నం కార్మికుల మీద విపరీతమైన భారం పడుతున్నదని, మరికొన్ని చోట్ల తీవ్రమైన రాజకీయ ఒత్తిడిలకు గురిచేస్తూ తొలగింపునకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాగి జావ ప్రవేశపెడుతుందని పెట్టడం మంచిదే కానీ దీని అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి. దీనివల్ల కార్మికులపై అధిక భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మెనూ



ప్రకారం ప్రతి విద్యార్థికి 20/- రూ మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 18,000/- రూపాయలు జీతం పెంచాలని, సబ్సిడీ కింద గ్యాస్ ప్రభుత్వమే ఏజెన్సీలకు సరఫరా చేయాలని నాడు- నేడు రెండో విడత వంటశాలలు నిర్మించి ఇవ్వాలని, వంట సామాగ్రిని ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలని వారు కోరారు. కార్మికులకు ఎటువంటి భద్రతా లేని కారణంగా విళ్లకి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. స్కూల్ ఆయాలకు బాత్రూమ్స్ శుభ్రం చేసే స్టేషనరీ ఇస్తూ వారికి కనీస వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలని పెండింగ్ లో ఉన్నటువంటి వేతనాలు వెంటనే ఇవ్వాలని ఏఐసిసిటియు ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డమ్మ, శారద, దేవి, ఆదిలక్ష్మమ్మ, పెంచలమ్మ, ఆదిలక్ష్మి, వనజ, మన్నెమ్మ, ఎం పెంచలమ్మ ,నాగరాణి, సుబ్బమ్మ, గౌరీ, వెంకటరెడ్డి కార్మికులు పాల్గొనడం జరిగింది.

## జర్నలిజంపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

### - అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జర్నలిజంపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వివిధ పార్టీల నాయకులు ఆరోపించారు. రాప్తాడులో జరిగిన సిద్ధం సభ న్యూస్ కవరేజికి వెళ్లిన ఓ దినపత్రిక ఫోటోగ్రాఫరుపై వైకాపా మూకలు విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరచడానికి నిరసనగా సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పాత్రికేయులతో కలిసి టిడిపి,జనసేన, బీఎస్పీ,సిపిఐ,సిపిఎం, బీసీహెచ్ పిఎస్,వాల్మీకి ధర్మసమాజ్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహిం చారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,ఆయన తనయుడు దొమ్మల పాటి యశస్వి రాజ్,గంగారపు రాందాస్ చౌదరి, ఆర్.జె.వెంకటేష్, భవాని ప్రసాద్, యర్రబల్లి వెంకటరమణారెడ్డి, నాగూర్ వలి,షంషీర్, గిరీష్ కుమార్,జంగాల శివరాం రాయల్,అడపా సురేంద్ర,బోడెం రాజశేఖర్,నవీన్ చౌదరి,బందెల గౌతం కుమార్,సిపిఐ సాంబశివ,కృష్ణప్ప,సిపిఎం శ్రీనివాసులు,మేకల విజయ మోహన్,పూలకుంట్ల హరిబాబు,పఠాన్ ఖాదర్ ఖాన్,సుబ్రమణ్యం రెడ్డి,డ్యాన్స్ రెడ్డెప్ప,సికిందర్,గండికోట గణేష్, హసీనా నాగమణి టిడిపి,జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో సామాన్య ప్రజల నుండి అందరిపైన దాడులు, అఘాత్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే పాత్రికేయులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. జర్నలిస్టులపై దాడి జరుగుతున్న పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం సిగ్గుచేటన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంత ధోరణిలో వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై దాడి చేస్తే పెన్నుతో వారు ధీటుగా సమాధానం ఇస్తారని హెచ్చరించారు. వైకాపా అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని,మరోమూడు నెలల్లో ఆ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని వారు స్పష్టం చేశారు

## ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధం

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిరాజంపేటనియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు సోమవారం నాడు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు. ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు..బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి?ఎవరి పాలన స్వర్ణయుగమో... ఎవరి పాలనరాతి యుగమో తేల్చేద్దాంలిరాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకువైసీపీ నాయకులకు దమ్ముందా? జగన్ సిద్ధం అని సభలు పెట్టి... అశుద్ధం మాటలు చెపుతున్నాడు. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క దాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడు. మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారు. రూ.10 ఇచ్చి రూ.100 దోచిన జగన్ సంక్షేమ గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు., ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోంది. వందలకోట్లు ఖర్చు చేస్తూ.... అధికార దుర్వినియోగంతోసిద్ధంఅని సభలు పెడుతున్నారు. జగన్‌నోటినుంచివచ్చేవిఅన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు రూ.10 ఇచ్చి రూ.100 దోచేయడం జగన్ సంక్షేమం. సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టాడు. దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది.,అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్ రెడ్డికి లేదు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు. సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసి మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారు అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు. ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారు. చంద్రబాబు పేరు చెబితేదళితులకుఇచ్చినసబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు,నిరుద్యోగభృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయి. జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకొస్తాయి. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు,బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయి. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్ కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదని అన్నారు.

## పత్రికా ఫోటో గ్రాఫర్ పై దాడి అమానుషం

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:** రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి పత్రిక ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై వైకాపా కార్యకర్తలు దాడి చేయడం, పిడిగుద్దులు గుద్దడం, రక్తం కారేటట్టు జెండా కర్రలతో కొట్టడం దారుణం, అమానుషమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. జగన్ అరాచక పాలనకు ఇదొక నిదర్శనమన్నారు. నిందితులను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ పై దాడి హేయమైన చర్య

### సీఎం స్పందించకపోవడం దాడికి ప్రోత్సహించినట్లు ఉంది దాడిని తీవ్రంగా ఖండించిన బిజెపి రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్



**అన్నమయ్య మేజర్‌న్యూస్:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉంటూ పని చేస్తున్న పాత్రికేయులపై దాడిని ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు ల పాత్రికేయులు అని అలాంటి వారిపై దాడి చేయడం హేయమైన చర్య ఆని రాయచోటి బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్ తో పాటు ,ప్రజాసంఘాలురాజకీయనాయకులు అభివర్ణించారు. అధికారం శాశ్వతం కాదు అని మీడియా వ్యవస్థ శాశ్వతం అనే విషయాన్ని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలి. వైసిపి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తే మీడియా వారితో భయపడేది ఎందుకని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన అల్లరి మూకల పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు.ఏ పత్రిక అయినా ప్రస్తుతం స్వేచ్ఛగా పనిచేసే హక్కు లేకుండా పోయింది అన్నారు పత్రికా స్వేచ్ఛకుఈప్రభుత్వంలోభంగంకలుగుతుంది. పాత్రికేయుల పైన దాడులు జరుగుతున్నాయి సంబంధిత అధికారులు జిల్లా పోలీస్ తగు చర్యలు తీసుకొని అల్లరి ముకల ఆట కట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భాగ్యమ్మ లక్ష్మీదేవి లపై అసత్య ఆరోపణలు చేయడం తగదు

### ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** సీఐటీయూ నాయకులు యొక్క విధానాలను నచ్చక ఆదివారం నాడు స్థానిక ఎస్పీ డిగ్రీ కళాశాల యందు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ మరియు జిల్లా కార్యదర్శిలు బాదుల్లా చంద్రశేఖర్ లా సమక్షంలో ఏఐటీయూసీ చరడం జరిగిందని అలేఖ్య లక్ష్మీ కుమారి భారతి గురుదే వి తెలిపారు సోమవారం వివేకానంద కళాశాల ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి సీఐటీయూ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ లో ఉన్నామని. సిఐటియు నాయకుల విధానాలు నచ్చక ఆదివారం నాడు ఎస్పీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏఐటియుసి లో స్వచ్ఛందంగా చేరడం జరిగిందన్నారు ఇది జీర్ణించుకోలేని సిఐటియు నాయకులు భాగ్యమ్మ బి లక్ష్మీదేవిలు మరి కొంతమంది స్థానిక నాయకులు మా అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ నాయకులపై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని. ప్రాజెక్టులో ఎక్కడ కూడా ఒక రూపాయి కూడా అవినీతి జరిగిన దాఖలాలు లేవని. అలాంటప్పుడు భాగ్యమ్మ లక్షదే వి లపై ఏ విధంగా అసత్య ఆరోపణలు చేస్తారో సీఐటీయూ నాయకులు తెలపాలన్నారు భాగ్యమ్మ లక్ష్మీదేవిలు ఏఐటీయూసీ చేరుతున్నారని నెపముతో రాత్రింబవల వాళ్ళ ఇండ్ల చుట్టూ తిరిగినప్పుడు లేని అవినీతి ఇతర సంఘాలో చరితే అవినీతిపరులు అయిపోతారా మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా ఎక్కడున్నామో నాయకులే తెలపాలన్నారు. వెంటనే ఆరోపణలు చేసినటువంటి భాగ్యమ్మ బి లక్ష్మీదేవిల కు క్షమాపణ తెలపాలని వారు అన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న అంగన్వాడి వర్కర్లు

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శిగా పట్టుపోగుల సూర్యచంద్ర



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** సోమవారం రాయచోటి ఎల్ఐసి కాలనీ వి ఆర్ స్కూల్ సమీపంలో అన్నమయ్య జిల్లా లో బీసీ సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు పాల్గొన్నారు కేసన శంకర్ రావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బీసీ లు మరియు ముఖ్యంగా బీసీ యువకులు ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమాలు అందక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు బీసీ యువకుల కోసం ఈ రాష్ట్రంలో యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి బీసీ యువకులు ఎవరైతే ఉన్నారో వాళ్లకు బీసీ యువజన సంఘం నాయకులు తోడుండాలని అలాగే బీసీ హాస్టల్స్ లో అనేక బాధలు పడుతున్న విద్యార్థులకు బీసీ యువజన సంఘం నాయకులు తోడుండాలని రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో బీసీ సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక చేయడం జరిగింది అలాగే అన్నమయ్య జిల్లాకు చెందిన రాజంపేట అసెంబ్లీ లో ఉన్నటువంటి యువకుడు ఉత్సాహవంతుడు పట్టు పోగుల సూర్యచంద్రను ఈరోజు బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మీ అందరి సమక్షంలో ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. అందరూ కూడా బీసీలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బీసీలకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు పట్టుపోగుల సూర్యచంద్ర మాట్లాడుతూ నాకిచ్చిన ఇ బాధ్యతను బీసీ యువ నాయకుల కోసం బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలు బీసీ విద్యార్థులకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సక్రమంగా అందేలా బీసీలకు న్యాయం చేస్తానని నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు కి మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు క్రాంతి కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు అలాగే నాకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు పట్టుపోగల ఆదినారాయణకి బీసీ సంక్షేమ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహ చారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ నాయకులు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ పై దాడికి పాల్పడడం అమానుషం

## కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పిలవబడే జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం అమానుషమని కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ చెన్నూరు మండల అధ్యక్షులు సందాని భాష లు విమర్శించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వృత్తిలో భాగంగా సమాచార కవరేజ్ కోసం వెళ్లిన అనంతపురం జిల్లా ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీ కృష్ణపై మూకు మ్మడిగా దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. పాలకులు,రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులపై దాడులను ప్రోత్సహించడం మంచి పరిణామం కాదన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫోటో గ్రాఫర్ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# సుందరయ్య నగర్లో మౌలిక సదుపాయాలుకల్పించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్



**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు మున్సిపల్ పరిధిలోని పేదలు నివాసం ఉంటున్న సుందరయ్య నగర్ కాలనీకి మౌనిక సదుపాయాలు కల్పించాలని మైదుకూరు మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్నాకు హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్మాట్లాడుతూ, సుందరయ్య నగర్ నందు దాదాపు ఏడు సంవత్సరాలుగ 150 కుటుంబాలు ఇండ్లు.నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారని కాలనీకి ఇప్పటివరకు మౌలికసదుపాయాలుకల్పించటంలో ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. కాలనీలోమంచినీటిసమస్య తీవ్రంగా ఉందనివెంటనే మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలనివారు తెలిపారు.కాలనీకి సిమెంట్ రోడ్లు,ఇండ్లకువిద్యుత్ మీటర్లు,డోర్ నెంబర్లను ఏర్పాటుచేయాలనిఅదేవిధంగా డికెటి పట్టాలు, ప్రభుత్వపక్కాభవనాలు,అంగన్వాడి సెంటర్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం.మున్సిపల్ కమిషనర్కి వినతిపత్రాన్ని అందజేశారు,కమిషనర్ స్పందిస్తూ వెంటనే మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటుచేస్తామని మిగిలిన సమస్యలకుబడ్జెట్ కేటాయించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురవయ్య, బిబి,నాయకులు ,రవి,పోలయ్య.ఇమాం.సుధాకర్,రాజ,మగ్దుం గంగమ్మ,లక్ష్మీదేవి,తామస్,పుల్లయ్య, సుబ్బమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.



# న్యూ వికాస్ ప్రవేట్ పాఠశాల యానిమల్ డే కార్యక్రమాలు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** పులివెందులపట్టణం కదిరి రోడ్ లో ఉన్న న్యూ వికాస్ ప్రవేట్ పాఠశాల యానిమల్ డే కార్యక్రమాలు ఎస్సీ ఎస్ ఆర్ గార్డెన్లో పాఠశాల కరస్పాండెంట్ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పలు విద్య వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ పట్నంలో నూతనంగా అతికొద్ది కాలంలోనే మంచి విద్యను అందిస్తూ మంచి పేరు తీసుకువచ్చిన వికాస్ న్యూ స్కూలు సిబ్బందిని అవనిందించారు. క్రమశిక్షణ మారు పేరుగా నిలుస్తూ పది ఫలితాలలో మంచి విజయాలను అందిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రుల లకు భరోసానిస్తూ, యూకేజీ నుండి నుండి పదవ తరగతి వరకు విద్యాబోధన అందిస్తూ పులివెందుల నియోజకవర్గంలోని మంచి పేరు సాధించిన విద్యాసంస్థగా న్యూ వికాస్ ప్రైవేట్ స్కూల్ నిలిచిందని పేర్కొన్నారు. అలాగే విద్యతో పాటు, సాంస్కృతి కార్యక్రమాలతో పాటు, క్రీడల్లో కూడా విద్యార్థులకు మంచిన శిక్షణ ఇస్తూ అన్ని రంగాల్లో విద్యార్థులను ముందడుగు నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# శివోహం ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** శివోహం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం సోమవారం పట్టణ నడిబొడ్డున వెలసిన అగస్త్యేశ్వరాలయ ప్రాంగణంలో నిర్వహించారు. సోమవారం శివోహం ఛైర్మన్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, కవిత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు 500 మంది ప్రజలు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం సభ్యులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, విష్ణు నారాయణ, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వాసవీ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయాన్ని సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులతో పాటు, ఆర్యవైశ్య సభ సభ్యులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు కు అమ్మవారి చిత్రపటం, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టోల్ ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** ఎన్నికల ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేయబోయే టోల్ ఫ్రీ నంబరును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం సాధారణ ఎన్నికలు – 2024 కు సంబంధించి ఫిర్యాదుల కొరకు రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటు చేయబోయే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... రాష్ట్రంలో త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయబోతున్నామని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి, ఎటువంటి ఫిర్యాదు నైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ఆర్డిఓ హరిప్రసాద్, ఏడి మార్కెటింగ్ త్యాగరాజు, పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి దుర్మార్గమైనది- సిపిఎం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా రాప్తాడు లో సిద్ధం బహిరంగ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై వైసీపీ కార్యకర్తలు దాడి చేయటానికి నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మైదుకూరు లోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి,శివకుమార్ మాట్లాడుతూ వైసీపీ సభలో పోలీసులసాక్షిగా విలేకరిపై దాడి చేయడం దుర్మార్గకరమైనదని ఇటువంటి దాడులను ప్రోత్స హించడం సరైనది కాదని వారన్నారు, ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి దాడులు ఎవరుచేసిన ఖండిచాల్సిందేనని వారు పేర్కొన్నారు,వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలమీద దాడులు జరుగుతున్నాయని ప్రశ్నించే వారిమీద దాడులు చేయటం బీజేపీ నుండి వైసిపి నేర్చుకున్నట్లు ఉందనీ వారు దుయ్యబట్టారు, వెంటనే దాడిచేసిన వారినిగుర్తించి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు, కార్యక్రమంలో సిపిఎంమండల కార్యదర్శి షరీఫ్ సిపిఐ ఏరియా కార్యదర్శి శ్రీరాములు,సిపిఎం మండల నాయకులు గుర్రయ్యా, రవి, పోలయ్యా, సుధాకర్ నాగేష్,ప్రభాకర్, వాసు,తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయాలతో వైకాపా నేతల్లో అసంతృప్త జ్వాలలు

### – రాప్తాడు సిద్ధం సభను బాయ్ కాట్ చేసిన గ్రామస్తులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పార్టీ అధిష్టానం తీసుకుంటున్న నిర్ణయాలతో పలువురు అధికార వైకాపా నాయకులు,కార్యకర్తల్లో అసంతృప్తి రగులుతోంది.ముఖ్యంగా సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పించడంతో ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లా నంబల పూలకుంట మండల పరిధిలోని పెదబల్లి,బలిజపల్లె గ్రామాల్లోని వైకాపా నాయకులు,కార్యకర్తలు రాప్తాడులో జరిగిన సిద్ధం సభను బహిష్కరించారు.ప్రస్తుత కదిరి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి.సిద్ధారెడ్డికి టికెట్ ఇవ్వకపోవడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు. 2014,2019 శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీకి భారీ మెజారిటీ అందించిన గ్రామాల నుండి వైకాపా నాయకులు వెళ్లకపోవడం సంబల పూలకుంటలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత కదిరి వైకాపా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మచ్చలేని నాయకుడిగా,వివాద రహితుడిగా ప్రఖ్యాతగడించారన్నారు.కేవలం సర్వేలు ఆయనకు ప్రతికూలంగా నివేదికలు ఇచ్చాయని సాకుతో ఆయనకు టికెట్ కేటాయించకపోవడం జరిగింది.దీనిని ఆయన వర్గీయులు,నియోజకవర్గంలోని గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు.అయితే పార్టీ అధిష్టానం తీసుకున్న ఇన్చార్జిల మార్పు నిర్ణయం పార్టీ గెలుపు అవకాశాలను దెబ్బతీస్తుందని ఆవేదనవ్యక్తంచేశారు.ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలకు సంక్షేమ పాలన అందించి,చివరిలో ఇలా సిట్టింగ్ ఎమ్మెల్యేలస్థానంలోఇతరులకు టికెట్ కేటాయించడం ఎంతవరకు సబబుని వారు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ఈ విధానంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పునరాలోచించాలని,పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు సరైన నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు.

# ఫోటోగ్రాఫరుపై వైకాపా మూకల దాడి అమానుసం

### – జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆగ్రహం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాప్తాడులో వైకాపా నిర్వహించిన సిద్ధం బహిరంగ సభ న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన ఓ దినపత్రిక ఫోటోగ్రాఫరుపై వైసిపి మూకలు దాడి చేయడం అమానుషమని జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి విలేకరులు ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామా ంజనేయులు,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, జనసేన రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యురాలు దారం అనిత,మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఆయన జగదీష్ బాబు,మదనపల్లి జనసేన నాయ కులు కుప్పల శంకర,కోటకొండ చంద్రశేఖర్, ధరణి, గణేష్‌తొక్కళ్ళ, శివ,యాసిన్, శ్రీనాథ్,సత్య, సంతోష్, వినయ్,రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.ఈ సంద ర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిజంపై దాడులు చేయించడం వైకాపాకే చెల్లిందన్నారు. ప్రజా సమస్యలపై తన కలం గళాన్ని వినిపిస్తున్న పాత్రికేయులపై దాడులు చేయించడం సిగ్గుచేట న్నారు. కళ్ళముందేపాత్రికేయుడుపైదాడి జరుగు తున్న పోలీసులు స్పందించకపోవడం దురదృష్టకర మన్నారు.ఏపీలో ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా నశించాయని, వైకాపా ప్రభుత్వానికి నూకలు చెల్లాయని,త్వరలో జనసేన – టిడిపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని ఆయన స్పష్టం చేశారు

# ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ పై దాడి హేయమైన చర్య

### జర్నలిస్ట్ లకు రక్షణ కల్పించలేని ప్రభుత్వానికి పరిపాలించే అర్హత లేదు.! – టీడీపీ జాతీయ నేత నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరు అనంతపురం రాప్తాడు ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ కృష్ణ పై వైసీపీ మూకలదాడి హేయమైన చర్య అంటూ,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.అనంతపురం రాప్తాడులోజరిగిన వైసీపీ సిద్ధం సభ జర్నలిస్టులపై దాడికి సిద్ధం సభగా మారిందన్నారు. విధినిర్వాహణలో ప్రతి రోజు ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా సమాచారాన్ని అందించి ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా నిత్యం ప్రజల్లో ఉండే జర్నలిస్టులకు రక్షణ కల్పించలేని చేత గాని ప్రభుత్వం ప్రజలకు అవసరమా అన్నారు.ఆదివారంరాప్తాడు సిద్ధం సభలో విధులు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్ ను నువ్వు ఆంధ్రజ్యోతా అంటూ అడిగి కాళ్లతో, కర్రలతో వైసీపీ అల్లరి మూకలుచితకబాధారనిఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలను రెచ్చగొట్టడం, మీడియాపై దాడులకు ప్రేరేపించడం వైసీపీ నాయకుల నైజమని వాటిని మానుకోవాలని, వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు, జర్నలిస్టులకు భద్రత కరువైందని సిద్ధం సభలో దాడి జరిగిన ఘటనపై వెంటనే స్పందించి వారిపై కేసునమోదుచేసితగుచర్యలుతీసుకోవాలని కోరారు .లేని పక్షం లో టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని, వైసీపీ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేక తప్పదని హెచ్చరించారు.

# సచివాలయంలో దొంగలు పడ్డారు





**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలోని వినాయక నగర్ 2వ సచివాలయంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే... సోమవారం ఉదయం సచివాలయాన్ని శుభ్రం చేసే పనిమనిషి వచ్చేసరికి ఒకవైపు షట్టర్ తాళాలు పగలగొట్టి కొద్దిగా తెరిచి ఉండడంతో పనిమనిషి సచివాలయ సిబ్బందికి, పోలీసులకు సమాచారం అందించింది. సచివాలయ సిబ్బంది వచ్చి చూడగా సచివాలయంలోని టేబుల్ తాళాలు పగలగొట్టి పేపర్లు చిందరవందరగా వేశారని, ఆధార్ కార్డు కేంద్రానికి సంబంధించిన లాప్ ట్యాప్ కనిపించడం లేదని, గోడ పై ఉన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రపటం విరిగిపోయి ఉందని, ఇంటర్నెట్ కు సంబంధించిన మోడం పగిలిపోయి ఉందని తెలిపారు. అలాగే సచివాలయాన్ని ఆనుకొని ఉన్న దుకాణానికి ప్రధాన షట్టర్ తాళాలు పగలగొట్టి 20వేల రూపాయలు విలువైన సిగరెట్ డబ్బాలు, 30 వేల రూపాయల నగదు, పదివేల రూపాయలు సరిపడా చిల్లర దొంగలించినట్లు దుకాణ యజమాని మహమ్మద్ జాఫర్ తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. సచివాలయ సిబ్బంది,దుకాణ యజమాని మహమ్మద్ జాఫర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అత్తపై అల్లుడు రోకలిబండతో దాడి



**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** అత్తపై అల్లుడు రోకలి బండతో దాడి చేసిన ఘటన నిమ్మనపల్లె మండలంలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ..మండలం లోని తవళం పంచాయతీ, కొండసాని వారిపల్లెలో ఉంటున్న తన కుమార్తె రాణిని చూడటానికి అన్నమయ్య జిల్లా, చిన్నమండ్యం బోనమలకు చెందిన చంద్రగిరి రెడ్డమ్మ (50) వచ్చింది. కుమార్తెను కొట్టాడని అల్లుడిని నిలదీసింది. ఆగ్రహించిన అల్లుడు రమణ, తన తమ్ముడు శ్రీనాథ్ రోకలి బండతో రెడ్డమ్మపై దాడి చేశారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన బాధితురాలని 108 సిబ్బంది చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ఆమెకు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలు కుంటోంది

# కూనపులి(ఊడ గండ్ల) వారి నూతన రెసిడెన్సీ ప్రారంభోత్సవం లో రెడ్యం

### వ్యాపారభివృద్ధి చెందాలని కూన పులి వారికి దీవెనలు అందించిన రెడ్యం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఖాజీపేటమండలం, పత్తూరు గ్రామానికి చెందిన శ్రీమతి కూన పులి మహాలక్షుమ్మ, బాల గంగాధర్ దంపతులు ఖాజీపేట బైపాస్ సమీపంలో కూనపులి (ఊడ గండ్ల) వారి నూతన రెసిడెన్సీ ని సోమ వారం ఉదయం మృగశిర నక్షత్రం నందు నూతన గంగా రెసిడెన్సీ ని ప్రారంభించారు. ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సోమవారం వేకువ జామున గంగా రెసిడెన్సీ ప్రారంభోత్సవం లో పాల్గొని కూనపులి బాల గంగాధర్ దంపతులను రెడ్యం శాలువా కప్పి ఘనంగా సన్మానించి దిన దిన ప్రవర్తమానంగా వ్యాపారం అభివృద్ధి చెందాలని అక్షింతలు చల్లి ఆశీర్వదించారు.

# మీడియా ప్రతినిధులపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన మీడియా సంఘాలు

### –మీడియా వారికి సంఘీభావం తెలిపిన తెలుగుదేశం పార్టీ, జనసేన, సిపిఐ, ప్రజా సంఘాలు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మీడియా ప్రతినిధులపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన మీడియా సంఘాలు –మీడియా వారికి సంఘీభావం తెలిపిన తెలుగుదేశం పార్టీ, జనసేన, సిపిఐ, ప్రజా సంఘాలురాప్తాడు సిద్ధం సభ దగ్గర రెచ్చిపోయిన వైసీపీ అల్లరి మూకలు – జనాలు వెళ్లిపోతున్న ఫొటోలు, వీడియోలు తీస్తున్న ఇద్దరు మీడియా ప్రతినిధులపై వైసీపీ కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మీడియా ప్రతినిధులు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూగాయపడినవారికివైద్యంచేయించి, దోషులను కఠినంగా శిక్షించాలని ఈరోజు మైదుకూరు ఎలక్ట్రానిక్ అండ్ ఫ్రంట్ మీడియా వారు చేస్తున్న నిరసన ర్యాలీ మైదుకూరు రాయల్ సర్కిల్ నుండి కడప రోడ్డు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేస్తూ మీడియా వారు నినాదాలు,నిరసన చేస్తున్న వారికి సంఘీభావం తెలిపిన మైదుకూరు నియోజవర్గం టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్,జనసేన పార్టీ ఇంచార్జి మల్హోత్రా, సిపిఐ నాయకులు, ప్రజా సంఘాలు వీరితోపాటు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని మీడియా ప్రతినిధులకు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొనడం జరిగినది.



సూర్య
www.suryaa.com
మంగళవారం
20 ఫిబ్రవరి 2024

# వైఎస్ఆర్సిపి టికెట్ ఇస్తే 40 వేల మెజార్టీ సాధిస్తా...

## జిల్లా సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి



**ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గం వైఎస్ఆర్సిపి టికెట్ ఆశిస్తున్న జిల్లా సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి సోమవారం స్థానిక పట్టణంలోని శ్రీనివాస్ నగర్, మైదుకూరు రోడ్డు ల లో 9, 11, 14, వార్డులలో ప్రచారం కొనసాగించారు. వేలాదిమంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు ఆయనకు శాలువాలు కప్పి, దండలు వేసి భారీగా ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు ఆయన చేత దేవతలకు టెంకాయలు కొట్టించారు. తమ మద్దతు కొనిరెడ్డి శివచంద్రారెడ్డికి అని బహిరంగంగానే తెలిపారు. అనంతరం ఆయన మైదుకూరు రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ప్రజా సమక్షంలో మాట్లాడారు.జగన్ మోహన్ రెడ్డి అంటేనే తమ కుటుంబం, తామంటే జగన్మోహన్ రెడ్డి అనే విధంగా తమ కుటుంబాల మధ్యన ఐక్యత ఉందని, మొదటి నుంచి దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డిల తోనే తన రాజకీయ ప్రయాణం కొన సాగుతుందని అన్నారు. పొద్దుటూరు ఎమ్మెల్యే పై జగన్మోహన్ రెడ్డికి ఖచ్చితమైన అభిప్రాయం ఉందని అన్నారు. తనకు టికెట్ కేటాయిస్తే 40 వేల మెజార్టీని సాధించి నియోజకవర్గాన్ని వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి అందిస్తానని అన్నారు. ప్రజల్లో తనకున్న అభి మానాన్ని తన ప్రచారంలో పాల్గొం టున్న ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాల పై తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్స్ ఇర్ఫాన్ బాషా, మురళిధర్ రెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి కుళాయి రెడ్డి, మునీర్, లక్షి రెడ్డి, చిలకల లక్ష్మి రెడ్డి,వెల్లాలా భాస్కర్, మూర్తి, సాధు ప్రసాద్ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్లూరు మండలం లో జర్నలిస్టులు ధర్నా



**అట్లూరు, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు లో ఆదివారం జరిగిన వైసీపీ 'సిద్ధం' బహిరంగసభ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ కృష్ణపై జరిగిన దాడిని ఖండిస్తూ అట్లూరు మండలంలో ఎపీయుడబ్ల్యూజె ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద జర్నలిస్టులు ధర్నా చేపట్టారు అనంతరం ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు, అట్లూరు జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు తుమ్మలూరు మునెయ్య మాట్లాడుతూ జర్నలిస్ట్ పై దాడి చేయడం అమానుషమని ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లక్ష్మీనారాయణ, తిరుపాల్, వెంకట్రామిరెడ్డి, ప్రద్యుమ్నారెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓని కలిసిన రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ



**మైదుకూరు మేజర్న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని కడప రోడ్లో పట్టణం ఎలుపల పొద్దుటూరుటూ బద్వేల్ రోడ్డు లింకు రోడ్డుగా వెళ్తున్న బైపాస్ రోడ్డుకు పొలం పోయిన 22 మంది రైతులకు నష్టపరిహారం రాకపోవడంతో గత మూడు రోజుల క్రితం రైతు సేవా సమితి ఆధ్వర్యంలో రైతులు రోడ్డు వర్క్ ను అడ్డుకోవడంతో అక్కడికి వచ్చిన రెవెన్యూ అధికారులు రెండు రోజులు లోపల రైతుల పైలును జిల్లా కలెక్టర్ కార్యాలయముకు చేరవేస్తామని తెలుపడంతో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ. ఆధ్వర్యంలో కడప కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ గారిని కలిసి సమస్యలు వివరించారు. కార్యక్రమంలో రమణతోపాటు రైతు రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుర్రప్ప నాయుడు, రైతు నాయకుడు పుష్పరాజ్,రైతులు తిమ్మిశెట్టి శ్రీనివాసులు, సిద్ధవటం వెంకటరమణ సాల్మన్, ధనరాజ్,బీసీ.వెంకటరమణ పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలు, అర్హుల గుర్తింపు, పంపిణీలో కీలక పాత్ర వాలింటర్లదే

## మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



**మైదుకూరు మేజర్న్యూస్ :** సంక్షేమ పథకాల అమలు, అర్హుల గుర్తింపు, పంపిణీలో కీలక పాత్ర వాలింటర్లదే అనిమైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సూచించారు. మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థను అందు బాటులోకి తీసుకువచ్చి ప్రతి 50 కుంటుంబాలకు ఒక వాలింటర్లను నియమించి ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రి వాలింటర్ వ్యవస్థ పై నమ్మకం ఉంచి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ప్రతి వాలింటర్ ద్వారా ప్రజలకు రూ లక్షలలో పంపిణీ చేపట్టడంజరిగిందన్నారు. అనంతరం సేవ రత్నం కింద నాగసుధ (మదూరు), రావీన (బద్రిపల్లె), రెడ్డమ్మ (లక్ష్మి పేట), రహీమూన్ (ఖాధర్ పల్లె), బార్గవి (చియ్యపాడు)లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి టి లక్షుమయ్య, ఎంపిడిఓ మహబుబ్ బీ, తహశీల్దార్ భూషణం,ఈఓపీఆర్డీ రాధాకృష్ణ వేణి, సచివాలయ కన్వీనర్ల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, జడ్పీటీసీ భర్త శాంతరాజు, నారాయణరెడ్డి,గంగులయ్య, వెంకట రెడ్డి, మాధవ్ రెడ్డి, సుబ్బరామిరెడ్డి, జయ సుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,వాలింటర్లు పాల్గొన్నారు.



# నేడు వేముల మండలంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం

వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల వెలుగు కార్యలయం నందు నేడు అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు మండలం లోని వాలంటీర్లకు వందనం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వేముల ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి పేర్కొన్నారు.వేముల మండలం లోని 9 గ్రామ సచివాలయల్లోని 16 గ్రామ పంచాయతీల పరిధిలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమంను వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివ రెడ్డి, జడ్పిటిసి కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ చేపట్టాం అని అన్నారు.కావున మండలం లోని సర్పంచ్ లు ఎంపీటీసీ లు వివిధ ప్రజా ప్రతినిదులు వాలంటీర్లు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలి అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందించడంలో వాలంటీర్ల వ్యవస్థ కీలకంగా వ్యవహరిస్తోందని, వారి సేవలు వెలకట్టలేనివని అందుకే రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికి వందనం కార్యక్రమం ద్వారా గౌరవం కల్పించారు అని అన్నారు.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో సోములవారిపల్లి పంచాయితీ, సున్నం బట్టి వీధి, ఈశ్వర్ రెడ్డి నగర్ పరిసర ప్రాంతాల్లో గడప గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటి పథకాలను గురించి టిడిపి ఇంఛార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, సతీమణి మోనికా రెడ్డి సోదరి హరిత రెడ్డి లు ప్రజలకు కరపత్రలతో వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి బెజవాడ అమ్మని, నందం లక్ష్మీదేవి , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్లులు ఇవ్వకుండానే ఊదరగొడుతున్నారు...

## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్న్యూస్ :** బాబుషురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 67వరోజు సోమవారం సాయంత్రం కొత్తపల్లె పంచాయితీలో సుందరయ్య కాలనీ జేమ్స్ కొట్టాలు నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నంద్యాల కొండారెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి పాల్గొన్నారు.స్థానిక నాయకులు కొత్తపల్లె మాజీ ఉపసర్పంచ్ రమణ, వార్డు మెంబరు ఇస్మాయిల్,సుందరయ్యకాలని దేవదాసు రవి ఇసాక్ తిరుపాలు యోహాన్ లక్ష్మీకాంత్ సునీల్ ప్రసన్న ఖాసీం దినేష్ కుమార్ మాజీ ఎంపిటిసి ఖదీర్ పేట రమణ తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ అర్కటవేముల కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు యర్రన్న నాయకులు బద్వేలిరవీంద్రారెడ్డి పల్లేటి రాముడు బోనం గురివిరెడ్డి పల్లా శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత - వ్యాధుల బారి నుండి భద్రత...డా''కె.వెంకటసుబ్బారెడ్డి

**బద్వేల్ మేజర్ న్యూస్ :** సోమవారం బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ -2 సమన్వయ కర్త శ్రీ సి.హెచ్. ఈశ్వరయ్య 50మంది వాలేంటర్లు,ప్రత్యేక క్యాంపులో భాగంగా 4వ రోజు,దత్తత తీసుకొన్న గుంతపల్లి యూపీహెచ్సి (నగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) లో చేపట్టిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా''కె.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.పరిశుభ్రత పాటించని యెడల ప్రజలు రకరకాల వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని, విద్యార్థులు సమాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనటమే కాకుండా నిరక్షరాస్యులైన గ్రామప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది అని అన్నారు. యూపిహెచ్.సి వైద్యులు డా.వై.శ్రీని వాసులు మాట్లాడుతూ చదువుకొన్న విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతను ఖశ్చితంగా పాటించాలి. వివిధ వ్యాధుల నుండి పరిరక్షణకు సంభంధించిన సమాచారాన్ని తెలుసుకొని జాగ్రత్త పడటం




మంచిదని అన్నారు.ఇందులో యన్.యస్.యస్. యూనిట్-1 సమన్వయ కర్త డా''యం.దొరస్వామి నాయక్,యూపీహెచ్.సి సిబ్బంది, యం.మనెమ్మ, సి.పద్మావతి ఇతరలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

మంగళవారం
20 ఫిబ్రవరి 2024

# ప్రజల కోసం, టిడిపి గెలుస్తుంది



విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు..

**కమలాపురం మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డిలు తెలిపారు, సోమవారం టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పరిపాల కొనసాగిస్తున్న వైసిపి నాయకులు సిద్ధం సభకు మూడువేల బస్సులను తరలించారు, దాని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు, సిద్ధం సభలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 98 శాతం హామీల నెరవేర్చమని చెప్పడం దుర్మార్గం అవి ఎక్కడ నెరవేర్చారు చెప్పాలన్నారు, ప్రభుత్వం ఏర్పడినప్పుడే ప్రజావేదికను కూల్చి అక్కడే విఫలమయ్యారన్నారు, ప్రతి సంవత్సరము రెండు లక్షల రూపాయలు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారు అన్నారు, సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి అక్కడ విఫలమయ్యారు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ అమ్మబడి ఇస్తామని చెప్పి ఒక్కరికి మాత్రమే ఇచ్చి మోసం చేశారు, అది కూడా మెయింటినెన్స్ కింద తక్కువ ఇస్తున్నారు, అదేవిధంగా మద్యపానం నిషేధమన్నారు మద్యపానం నిషేధం లేదుగానీ మద్యపానం మీద వచ్చే ఆదాయంతో రుణాలు తెచ్చుకున్న ఏకై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు, కల్తీ మద్యం తాగి జనాలు పూర్తిగా అనారోగ్యం పాలవుతున్నారు, ఆరోగ్యశ్రీ ఎక్కడ అమలు కాలేదు అన్నారు రాష్ట్రం అభివృద్ధిలో 30 సంవత్సరాల వెనుకబడిపోయింది పంచాయతీల అభివృద్ధి కోసం వస్తున్న నిధులను కూడా దారి బల్లించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి సర్పంచ్ వ్యవస్థని నాశనం చేశారని తెలిపారు, ఆడుదాం ఆంధ్ర వలన ఈ రాష్ట్రానికి ప్రజలకు ఒరిగింది ఏం లేదన్నారు, టిడిపి ప్రభుత్వం హాయంలో కమలాపురంలో ఇండోర్ స్టేడియం నిర్మిస్తే అది 80 శాతం పూర్తి అయ్యిందని 20% పనులకు నిధులు ఇవ్వలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఆడదాం ఆంధ్ర ఎలా నిర్వహిస్తారన్నారు అది పూర్తయి అందుబాటులోకి వచ్చే కమలాపురంలోనే చాలా మంది క్రీడాకారులు తయారవుతారు అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ధనాన్ని సొంత పనుల కోసం స్వార్థం కోసం ఉపయోగిస్తుందని వందల కోట్ల రూపాయలు సిద్ధం పేరుతో దుర్వినియోగం చేస్తున్నారన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా తెస్తాను 25 ఎంపీ సీట్లు ఇవ్వాలని అడిగారని అందుకు ప్రజల కూడా 23 ఎంపీ సీట్లు ఇస్తే ఇప్పుడు తన కేసుల కోసం నుంచి తప్పించుకోవడానికి కేంద్రం కాళ్లు మొక్కుతున్నారని ప్రత్యేక హోదా సాధిస్తే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగ సమస్య తీరుతుంది ఓట్లు వేయించుకున్నారన్నారు, ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి పనులు చేస్తారు కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కూల్చే పనులు చేపట్టుకున్నాడని తెలిపారు, అమరావతిని రాజధానిగా ప్రకటించి అభివృద్ధి చేస్తే ఆ అభివృద్ధి ఓరవలేని జగన్మోహన్ రెడ్డి అమరావతిపై కక్షగట్టి అభివృద్ధి లేకుండా నిర్వీర్యం చేసినాడు అవ్వ తాతల ఇద్దరికీ పింఛన్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక అవ్వను మరిచి తాతకు పింఛన్ ఇచ్చారని ఎద్దేవా చేశారు నేటి నీటిపారుదల ప్రాజెక్టులు ఈ రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి ఎక్కడైనా చందాగా తయారైంది ఏ ఒక్క ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించిన పాపాన పోలేదు ఈ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు లలో నీరు ఉన్నప్పటికీ ఏ ఒక్క ఎకరా కూడా నీరు అందివ్వలేని దిన స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే అందులో నష్టపోయిన నిర్వాసితులకు సహాయం చేయలేని దీనస్థితిలో ప్రాజెక్ట్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టలేని చేతగాని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలని ప్రవేశపెడితే వాటిని కూడా రద్దు చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక పరిపాలన ప్రజలు గమనిస్తున్నారని త్వరలో నీకు తగిన బుద్ధి చెప్పి రెండు నెలలలో నిన్ను ఇంటికి పంపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ భాషా, మాజీ తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దివాకర్ రెడ్డి. మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి మండల కన్వీనర్ రాఘవరెడ్డి ప్రసాద్ రెడ్డి. రెడ్డి కరీం. బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్ట్ పై దాడి చేయడం హేయమైన చర్య

## ఏపీడబ్ల్యూజె ఆధ్వర్యంలో తాహసిల్దార్, ఎస్ఐలకు వినతి పత్రాలు ఇచ్చిన జర్నలిస్టులు



**కమలాపురం మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్ కృష్ణ పై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ కృష్ణకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో భాగంగా కమలాపురంలో తాహసిల్దార్ కు, ఎస్ఐ లకు కమలాపురం విలేకరులు వినతి పత్రాలు అందించారు. రాప్తాడులో సిద్ధం సమావేశంలో ఫోటోలు తీస్తుండగా పత్రిక విలేకరిపై దాడి చేయడాన్ని ప్రశ్నించిన విలేకరులు, కొంతమంది పని కట్టుకొని పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని వైసీపీ ప్రభుత్వంలో జర్నలిస్టులపై దాడి అధికమయ్యాయని జర్నలిస్టు పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని కోరారు, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్నారన్నారు, మారుమూల ప్రాంతంలో ఎక్కడ ఏం జరిగినా కూడా వార్తలు చేరవేస్తూ ఉన్న జర్నలిస్టులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్న సభలోనే జర్నలిస్టుపై దాడి జరుగుతుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది కృష్ణ పై దాడి జరిగి 24 గంటలు కావస్తున్నఇంకాదాడిచేసిన వారిని గుర్తించలేదని హేమమైన చర్య జర్నలిస్టుపై దాడిచేసినవారిని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

# సొంతూరులోగ్రామస్తులతో మమేకమైన పుట్టా

**మైదుకూరు మేజర్ న్యూస్ :** సొంతూరులోగ్రామస్తులతో మమేకమైన పుట్టా పలుగురాళ్ళ పల్లి గ్రామ పంచాయతీ లో పుట్టా కు స్థానికుల బ్రహ్మరథం బి.మఠం మండలం పలుగురాళ్లపల్లి గ్రామ పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో ముఖా ముఖి కార్యక్రమంలో మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొనడం జరిగింది. మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,మోహన్,సబ్బరామ శర్మ,దుగ్గిరెడ్డి, నాగరాజు, స్వామి, వీరయ్య, రాజారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, రామసుబ్బయ్య, దాసు, చిన్న, చెన్నయ్య, బుజ్జి, రామకృష్ణ, బాలాజీ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.



# అదుపుతప్పి భాష్యం స్కూల్ వ్యాన్ బోల్తా..



వల్లూరు మేజర్న్యూస్ : మండల పరిధిలోని అంబవరం రోడ్డులో అదుపుతప్పి భాష్యం స్కూల్ వ్యాన్ బోల్తా పడింది, సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటిన పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్న వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ, ఆయన ఇచ్చిన వివరాల మేరకు సోమవారంకడపనగరంలోనిభాష్యం స్కూల్ వ్యాను సాయంత్రం విద్యార్థులను ఇంటి వద్ద దింపేందుకు వస్తున్న సమయంలో వల్లూరు మండలం అంబవరం గ్రామం వద్ద అదుపుతప్పి వ్యాన్ బోల్తా పడింది అన్నారు, వ్యాన్లో 22 మంది విద్యార్థులు ఉండగా ఏడు మందికి చిన్న చిన్న గాయాలు అయినట్లు తెలిపారు, డ్రైవర్, క్లీనర్ ను గాయపడిన విద్యార్థులను కడప రిమ్స్ కు 108 ద్వారా తరలించి, కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు..

# నేడు బుక్కాయపల్లెలో గజ పూజోత్సవం..!

## – గురువులు రామచంద్రుడు, నాగార్జున

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బుక్కాయ పల్లె గ్రామంలో నేడు అనగా 20వ తేదీన శ్రీ గంగమ్మ తల్లి మహిళా కోలాటం బృందంచే కోలాటం గజపూజోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు, గురువులు రామచంద్రుడు,నాగార్జున లు తెలిపారు. కోలాట గురువులు నేర్పిన మహిళల కోలాటం బుక్కాయ పల్లె గ్రామంలో గత 3 నెలల నుంచి మహిళలకు కోలాటం నేర్పించారు. ఈ సందర్భంగా సోమవారం కోలాటం గురువులు రామచంద్రయ్య, నాగార్జునులు మాట్లాడుతూ కోలాటం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కోలాటం అనగా పురాతన కళలనుగుర్తు చేస్తూ మన హిందూ సాంప్రదాయ పద్ధతు లను, మన ధర్మాన్ని తెలియజేస్తూ ప్రజలను మేల్కొనపడమేనని, ఈ కోలాటం యొక్క సారాంశం అని తెలిపారు. గత మూడు నెలల నుంచి శ్రీ గంగమ్మ తల్లి మహిళా కోలాట బృందం పెద్ద ఎత్తున మహిళలు నేర్చుకున్నారు. కోలాటం నేర్చుకోవడం పూర్తయిన సందర్భంగా 20వ తేదీ శ్రీ గంగమ్మ తల్లి మహిళా కోలాటం బృందం వారు గజపూజ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు గురువులు, గ్రామ కమిటీ సభ్యులుతెలిపారు. సాయంత్రం 5:30 నిమిషాల నుంచి కోలాటం గజ పూజ కార్యక్రమం జరుగురని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.కోలాటం వేసే ప్రదేశంలోరంగురంగులవిద్యుత్దీపాలతోఅలంకరిస్తారు. కావున మండలం లోని కోలాటం అభిమానులు చుట్టుపక్కల గ్రామ ప్రజలు హాజరుకావాలని బుక్కాయపల్లె శ్రీ గంగమ్మ తల్లి మహిళా కోలాటం కమిటీ సభ్యులు కోరారు



# రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో జీవి రమణకు కలెక్టర్ ప్రశంస

**కడప మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, ప్రమాదాలు అరికట్టేందుకు చేపట్టాల్సిన జాగ్రత్త చెల్లెలు లాంటి వాటిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ వచ్చిన రోడ్ సేఫ్టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జీవీ రమణకు జిల్లా కలెక్టర్ విజయరామరాజు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. రోడ్ సేఫ్టీ ఎన్జీవో ప్రెసిడెంట్ గా ఉన్న ఆయన్ను జిల్లా కలెక్టర్ గతంలోని డిస్టిక్ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులుగా నియమించారు .అప్పటినుండి రమణ రోడ్డు ప్రమాదాల నివారణ పై అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతూ వచ్చారు. డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డి ఆర్ యస్ సి) నేతృతంలో ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను సందర్శిచడం ,అందుకు గల కారణాలను పరిశీలించి ముందు ముందు ఇలాంటివి జరగకుండా చూసే సూచనలు,సలహాలతో అవగాహన కల్పించడం ,డ్రైవర్లకు,టూ వీలర్,త్రి వీలర్ వాహన దారులకు అవగాహన కల్పించడం, రహదారి ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలాంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుంది .ఇలాంటి కార్యక్రమాల్లో జివి రమణ ఏడాది కాలంగా చేసిన కృషిని జిల్లా కలెక్టర్ అభినందిస్తూ సోమవారం జరిగిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో సన్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ,ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ఈ అంశంగా తీసుకోవాలని అన్నారు.తాను చేపట్టిన అవగాహనా కార్యక్రమాల పట్ల జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రం అందజేయడం మరింత బాధ్యతను పెంచిందని అందుకు తగ్గట్టుగా ముందు ముందు రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపడతానన్నారు

